జగన్మోహన్ రెడ్డిది సెంట్రలైజ్డ్ కరప్షన్

అవినీతి పాలన వల్లే విద్యుత్ కోతలు

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు

విశాలాంధ్ర -విజయనగరం/శృంగవరపుకోట: విద్యుత్ కోత చీకటి చంద్రుని రాకతో మాయమైంది.వేలాది మంది అభిమానుల సందడితో విజయనగరం జిల్లా చింతల పాలెం నుంచి ప్రారంభమైనన చంద్రబాబు నాయుడి రోడ్ షో గురు వారం రాత్రి 9గంటల సమయంలో ఎస్ కోట చేరు కుంది. ఆయన రాకతో ఎస్ కోట పట్టణం పసుపుమయమైంది. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా చంద్ర బాబు నాయుడు ఎస్ కోటలో జరిగిన బహిరంగ సభలో చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు.అయితే అదే సమయంలో పట్టణంలో కొద్దిసేపు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ప్రత్యామ్నాయ ఏర్పాట్ల నడుమ చంద్రబాబు బహిరంగ సభ ప్రారంభమైంది.ముందుగా మాజి ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ప్రజలనుద్దేశించి మాట్లాడారు. గిరిజన విశ్వ విద్యాలయం మరలా ఎస్ కోట నియోజక వర్గం తీసుకురావాలని కోరారు. అనంతరం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ సైకోని అణిచి వేయాలి పేటియం బాచ్ కి యువత సమాధానం చెప్పాలన్నారు. చిన్న పిల్లలు సైతం తనకు సంఘీభావం తెలపడం అదృష్టమన్నారు. నాలుగేళ్లుగా మీ ఆదాయం పెరిగిందా అని ప్రజలను ప్రశ్నించారు. నిత్యావసర ధరలతో ప్రజలకు బాదుడే బాదుడన్నారు.,రాష్ట్రంలో 8సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారన్నారు.ఇంటి పన్ను,ఆర్టీసీ ఛార్జీలు పెంచారన్నారు..ఇదేనా బటన్ నొక్కడమంటూ జగన్మోహన్ రెడ్డి పాలనను ఎద్దేవా చేశారు.రాష్ట్రంలో మరింత విద్యుత్ కోతలు తప్పవన్నారు. తాము విద్యుత్ కోతలను నివారించి సమర్ధవంతమైన పాలన అందించామన్నారు.మందుబాటిల్ ధరలు పెరిగాయన్నారు.అన్ని బ్రాండ్లు ఎవరివో తెలుసా అంటూ ప్రజలనుండి సమాధానం రాబట్టారు. పేటియం చెల్లింపులతో తాడేపల్లి పాలెస్ కు వాటా వెళు తుందన్నారు. గ్రానైట్ ఇసుక ఖనిజ సంపదలపై జిల్లా ల వారీగా చెక్ పోస్ట్ లు పెట్టి కలెక్షన్లు చేస్తున్నారన్నారు. ప్రైవేట్ మాఫియా పెట్టి దోచుకుంటున్నారన్నారు.అవినీతి వల్లే విద్యుత్ ఛార్జీలు పెరిగాయన్నారు.సోలార్ విండ్ రెండు రూపాయలకే యూనిట్ కొన్నామన్నారు.ఇప్పుడు పది రూపాయలకు పెంచారని అందులో మీ వాటా ఎంతంటూ జగన్మోహన్ రెడ్డిని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డిది సెంట్రలైజ్డ్ కరప్షన్ అన్నారు.మీ ఊరిలో ఇసుక మీరు తీసుకు వెళ్లే పరిస్థితి లేదన్నారు.జిల్లా కు నెలకు వంతున 25కోట్లు తాడేపల్లికి వెళుతుందన్నారు. విద్యుత్ ఛార్జీలు మరలా పెంచుతారని అంతా పోరాటానికి సిద్ధంకావాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం రాకముందునుంచి రోడ్ షోలున్నాయన్నారు.అప్పుడు అనేక పోరాటాలు చేశార న్నారు. 45సంవత్సరాలుగా రాజకీయాల్లో వున్నామన్నారు.జివో 1తెచ్చి తెస్తే మీటింగ్ లు మానేస్తామా అని ప్రశ్నించారు. కరోనా మాస్క్ అడిగిన వైద్యుడి ప్రాణాలు తీసారన్నారు.రింగ్ రోడ్‌కు అనుమతిచ్చానంటు క్విడ్ ప్రోకో అంటున్నారన్నారు. సైకోలని అణిచి వేస్తామన్నారు. మాస్టర్ ప్లాన్ కు వ్యతిరేకంగా పట్టాలిస్తామంటు న్నారన్నారు.సంక్షేమ పథకాలకు టిడిపి మారు పేరన్నారు.తాము పెట్టిన సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేశారన్నారు.7లక్షల 50వేల మందికి టిడ్కో ఇళ్లు కట్టామన్నారు. కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాల టీడీపీ నాయకులు ఎం.శ్రీభరత్, మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి, గొంపకృష్ణ, వల్లూరి జయప్రకాష్, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి టీచర్ గా రాజ్యలక్ష్మి ఎనలేని సేవలు

వైస్ఎంపీపీ అడపా

విశాలాంధ్ర-వేపాడ: అంగన్వాడి టీచర్‌గా కె.రాజ్యలక్ష్మి ఎనలేని సేవలు చేశారని వైస్ ఎంపీపీ అడపా ఈశ్వర రావు అన్నారు. మండలంలోని ఆకులు సీతంపేట గ్రామంలో గురువారం అంగన్వాడి టీచర్ కుప్పిలి రాజ్యలక్ష్మి సన్మాన సభలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యలక్ష్మి అంగనవాడి టీచర్ గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు పిల్లలను తమ సొంత పిల్లల్లాగా భావించి ప్రభుత్వం అందించే పోషకాహారాలతో పాటు చక్కని బాటలో నడిచే విధంగా పిల్లలను తీర్చి దిద్దారన్నారు. అలాగే పిల్లలకు విద్యాబుద్ధులను నేర్పి భవిష్యత్తులో ఉన్నత విద్యావంతులుగా ఎదగాలనే ఆకాంక్షతో ఉండేవారిని అలాంటి ఆమె పదవి విరమణ పొంది విశ్రాంతి తీసుకోవడం ఆనందదాయ కమన్నారు. ఈ పదవి విరమణ కార్యక్రమంలో పంచాయతీ కార్య దర్శి వేనాయిన్ మహిళ పోలీస్ సచివాలయం ఏఎన్ఎంలు ఆశ వర్కర్ లు అంగన్వాడి సిబ్బంది కనక మహాలక్ష్మి గ్రామ స్తులు పాల్గొన్నారు.

టీ కల్లాలులో గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-డెంకాడ: ఎమ్మెల్యే బడ్డుకొండ:మండలంలోని టీ తాళ్లవలస గ్రామపంచాయతీ పరిధిలోని టీ కలలో బుధవారం గడపగడపకి మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నెల్లిమర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే బడికొండ అప్పలనాయుడు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అందుతున్నాయా లేదా అని లబ్ధిదారులతో మాట్లాడి తెలుసుకున్నారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ మూడేళ్ల కాలంలో అందించిన సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు మన ప్రభుత్వం వచ్చాక కలిగే మేలును వారికి వివరించి ప్రభుత్వ పనితీరు గురించి వారిని అడగగా తమకు జగన్ ప్రభుత్వం వచ్చాక చాలా మేలు జరుగుతుంది అని ఎమ్మెల్యేకి తెలుపగా వారి వద్దనుంచి ఆశీర్వాదములు తీసుకున్న శాసనసభ్యులు మళ్లీ జగన్ ని ఆశీర్వదించాలని కోరారు. శాసనసభ్యులు వారు, ప్రతి గడపకు వెళ్లి లబ్ధిదారుల తలుపు తట్టి మరీ వారినీ ఆప్యాయంగా పలకరించి మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఈ మూడేళ్ల కాలంలో అందిస్తున్న సంక్షేమ ఫలాలను నేరుగా వారికి వివరించి వారు పొందుతున్న లబ్ధిని గుర్తుచేస్తూ గతంలో ఎన్నడూ లేనివిధంగా తమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వచ్చాక తమ ఇంటి పెద్ద కొడుకుగా, కన్న కొడుకు, పెద్ద అన్నగా మీ అందరినీ సాకుతున్నారని, మీకు అండగా నిలుస్తున్నారని తెలుపుతూ మీ అందరి ఆశీర్వాదాలు మన సీఎం జగన్ గారిపై మన వైసీపీ ప్రభుత్వం పై ఎల్లవేళలా ఉండాలని, మంచి మనసుతో దీవించాలి అని శాసనసభ్యులు అభ్యర్థించారు. ఆనాడు ప్రజా సంకల్ప పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గడిచిన మూడేళ్ల కాలంలో కరోనా వంటి విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటూ సంక్షేమ పథకాలు అందజేసిన చరిత్ర ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్ కి దక్కిందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్నఎంపీడీవో డిడి స్వరూప రాణి సంబంధిత శాఖ అధికారులు డేంకాడ మండల పరిషత్ అధ్యక్షులు బంటుపల్లి వాసుదేవరావు వైస్ ఎం పి పి పిన్నింటి తమ్మినాయుడు, సర్పంచ్ లు ఎం.పి టి సి లు నాయకులు పాల్గొన్నారు.

ఉపాధి కూలికి అస్వస్థత

విశాలాంధ్ర-తెర్లాం/బాడంగి: బాడంగి మండలంలో కోడూరు గ్రామానికి చెం దిన ఉపాధి హామీ కూలీలు బాడంగి రెవెన్యూలో గల తెలకల బందా చెరువులో గురువారం పనిచేస్తుండగా ఉదయం మామిడి రమణమ్మ అస్వస్థత కు గురై ఆమె ఒక్కసారిగా పడిపోయిందని పార్వతమ్మ గ్రూప్ సభ్యులు తెలిపారు. వెంటనే హుటాహుటీన 108 కు ఫోన్ చేసి రప్పించి తనను బాడంగి ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. ఇలా జరగడానికి కారణం ఏమిటి అని విశాలాంధ్ర వివరాలు కోరగా సుమారు 300మంది వేతనదారులు 5 గ్రూపులుగా పనిచేస్తున్నామని, పనిచేస్తున్న ప్రాంతంలో సరైన సదుపాయాలు లేవని, నిలువ నీడలేదని ఇంతమంది కి రెండు తార్పన్లు ఇచ్చారని, అవి చాలడం లేదని అందువల్ల వడదెబ్బకు గురై పడిపోయిందని వేతనదారులు తెలిపారు. ఒడగాల్పులకు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నామని రెండు పూటలా పనిచేయిస్తున్నారని ఉపాధి వేతనదారులు తెలిపారు. ఈ విషయం పై ఆ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ పాపయ్య ను వివరాలు కోరగా పై నుంచి మాకు మంచి నీటి సదుపాయం కానీ, మజ్జిక కానీ పెట్టమని ఆదేశాలు లేవని, ఈ గ్రూపులకు రెండు తారబనులు ఇచ్చారని, అలాగే టెక్నికల్ అసిస్టెంట్ సూరిబాబు ను వివరాలు కోరగా పై నుంచి చెప్పిన ఆదేశాలమేరకు మేము పనిపెట్టిస్తున్నామని నీరు కానీ, మజ్జికా కానీ ఇమ్మని ఆదేశాలు మాకు రాలేదని తెలిపారు. బాడంగి ఏపిఓ లక్ష్మీపతి రాజు ను వివరాలు కోరగా మా సిబ్బంది తో మాట్లాడాను అని వడదెబ్బ కు గురైన వేతన దారును పరిశీలిస్తానని, పై అధికారుల దృష్టిలో పెడతామని ఎటువంటి సమస్యలు రాకుండా కింద స్థాయి సిబ్బంది తో మాట్లాడతాను అని బాడంగి ఏపిఓ తెలిపారు.

ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే బడ్డుకొండ

విశాలాంధ్ర-నెల్లిమర్ల: నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు వెల్లడించారు. నెల్లిమర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఆయన ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబుతో కలిసి స్కిల్ హబ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడ్డుకొండ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం నియోజకవర్గ కేంద్రాలలో స్కిల్‌హబ్ లను ఏర్పాటు చేసి వివిధ అంశాలలో శిక్షణ ఇవ్వడంతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. అలాగే మెగా ఉద్యోగ మేళాలు ఏర్పాటు చేసి వివిధ కంపెనీలలో ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, విశాఖలో పరిపాలన రాజధాని పూర్తయితే మరిన్ని ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వస్తాయని చెప్పారు. కార్యక్రమంలో నెల్లిమర్ల నగరపంచాయతీ చైర్ పర్సన్ బంగారు సరోజిని, డిఎస్ డిఓ గోవిందరావు, ఎంపీడీ జి గిరిబాల, కమిషనర్ బాలాజీ ప్రసాద్, నగరపంచాయతీ కన్వీనర్ చిక్కాల సాంబశివరావు, వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ట్రైనీలు నీతు, ఊహ పాల్గొన్నారు.

విద్యను వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలను సీజ్ చేయాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నాగభూషణ్

విశాలాంధ్ర-బొబ్బిలి: ఈ నెల 28నుండి 31 వరకు విశాఖపట్నంలో జరగనున్న అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఉత్తరాంధ్ర విద్యా, వైజ్ఞానిక, రాజకీయ సైద్ధాంతిక శిక్షణా తరగతులను జయప్రద చేయాలని గురువారం అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) బొబ్బిలినియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా అఖిల భారత విద్యార్థి సమైక్య జిల్లా కార్యదర్శి నాగభూషణం పాల్గొని మాట్లాడుతూ పాఠ్య పుస్తకాలు అమ్ముతూ, ప్రభుత్వ నిబంధనలు పాటించని విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారం చేస్తూ విద్య పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి లక్షల రూపాయలు దోచు కుంటున్నారనీ ఆరోపించారు. జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ విద్యాసంస్థలు ఇంటర్మీడియట్ బోర్డు నిబంధనలు పాటించకుండా, అనుమతులు లేని భవనాలలో కళాశాలలను, పాఠశాలలను నిర్వహిస్తున్నారని సంబంధిత శాఖ అధికారులు పర్యవేక్షణ చేయడంలో తీవ్రంగా చెందారని ఆరోపించారు. వేసవి సెలవులలో కూడా కొంత మంది ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు కళాశాల నిర్వహిస్తు విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కార్పొరేట్ విద్యా సంస్థల్లో యాజమాన్యం ఒత్తిడికి గురై విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు, కాబట్టి తక్షణమే సంబంధిత శాఖ అధికారులు ప్రభుత్వ నిబంధనలో పాటించని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను తనిఖీ చేసి అనుమతులు లేని భవనాలను సీజ్ డిమాండ్ చేసారు. ఈనెల 28 నుండి 31 వరకు విశాఖలో రాజకీయ శిక్షణ తరగతులు జరగనున్నాయని,ఈ శిక్షణ జయప్రదం చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బి.రవి కుమార్, బొబ్బిలి నియోజకవర్గం నాయకులు హరి, ప్రవీణ్, గౌరీ, వినయ్ పాల్గొన్నారు.

వైసీపీని సాగనంపే రోజులు దగ్గరపడ్డాయ్...

విశాలాంధ్ర-విజయనగరం క్రైం/చీపురుపల్లి: వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించే రోజులు దగ్గరపడ్డాయని విజయనగరం జిల్లా టిడిపి అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజల నుంచి విశేష స్పందన లభించింది అన్నారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను టీడీపీ నాయకులకు ప్రజలు వివరించారు. ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగ యువత తీవ్ర ఆవేదనతో ఉన్నారని తెలిపారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు వారి ఆవేదనను టిడిపి నాయకుల దృష్టికి తీసుకొస్తున్నారాన్నారు. ఇసుక ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో నిర్మాణరంగం కుదేలై భవన నిర్మాణ కార్మికులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. గ్రామాల్లో వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో రోజురోజుకు అసంతృప్తి పెరిగిపోతుంది అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో అభివృద్ధి పూర్తిగా కుంటిపడిందన్నారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి తెదేపా అధికారం లోకి రాగానే వాటిని పరిష్కారాన్ని కృషి చేస్తామన్నారు. ఎన్నికలు ఎప్పుడు వస్తాయో... వైసీపీ ప్రభుత్వాన్ని ఎంత వేగంగా బంగాళాఖాతంలో కలిపేద్దామా అని ప్రజలు ఎదురుచూస్తున్నారని చెప్పారు.

సత్య విద్యాసంస్థలకు రోటరీ బ్లడ్ బ్యాంక్ వారి ప్రత్యేక ప్రశంస

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం ఇంజనీరింగ్ కళాశాల, తోటపాలెంలో గల సత్య డిగ్రీ కళాశాల మరియు రోటరీ బ్లడ్ బ్యాంక్ సంయుక్త ఆధ్వర్యంలో గతంలో రక్తదాన శిబిరాలు ఏర్పాటుజరిగింది. ఈ రక్తదాన శిబిరానికి విశేష ఆదరణ లభించింది. ఈ రక్తదాన శిబిరంలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఇతరులు 150 యూనిట్ల వరకు రక్తదానం చేశారు. ఇటువంటి మంచి కార్యక్రమాలను నిర్వహిస్తు న్నందుకు సత్య డిగ్రీ కళాశాలకు,సీతం కళాశాలకు ప్రత్యేక ప్రశంసా పత్రాలను జ్ఞాపకలను రోటరీ బ్లడ్ బ్యాంక్ ఫౌండర్ ప్రెసిడెంట్ ఆర్కే జైన్ అందజేశారు. ఇటువంటి అభినంద నీయమైన మంచి కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నందుకు సత్యా విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావును రోటరీ బ్లడ్ బ్యాంక్ ఫౌండర్ ప్రెసిడెంట్ ఆర్కే జైన్ ప్రత్యేక ప్రశంసా పత్రం మరియు జ్ఞాపకం అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ బ్లడ్ బ్యాంక్ ప్రెసిడెంట్ డి.బాలాజీ, సెక్రటరీ రవి, ట్రెజరర్ ఏ. ప్రవీణ్ కుమార్, సీతం కళాశాల సి .ఎస్.ఓ. కె సత్యనారాయణ, సీతం కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ ఎన్.సతీష్ కుమార్, సత్య డిగ్రీ కళాశాల ఎన్. సి. సి.ఆఫీసర్ కెప్టెన్ సత్యవేణి మరియు సత్య డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ సూరప నాయుడు పాల్గొన్నారు.

వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే జోగారావు

విశాలంధ్ర-పార్వతీపురం టౌన్: జిల్లా స్థాయి వేసవి క్రీడా శిక్షణ శిభిరాన్ని విద్యార్థులు సద్వినియోగపరచుకోవాలని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా సాధికార సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా వేసవి క్రీడా శిక్షభా శిబిరాలు ఏర్పాటు చేస్తున్న సందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో పూర్వ ఆర్సిఎం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి విద్యార్థులకు చదువుతోపాటు మానసిక, శారీరక వికాసానికి దోహద పడే క్రీడలను ఈ వేసవి సెలవుల్లో వ్యాయామ ఉపాధ్యా యుల ద్వారా ఉచిత శిక్షణ అందజేసి వారిని మరింత దృఢంగా తయారు చేయాలని ప్రభుత్వం సంకల్పించు కొవడమే కాకుండా వేసవి సెలవులను సహితం చక్కగా సద్వినియోగ అయ్యేలా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా నేడు మన పార్వతీపురం మండలం జిల్లా వ్యాప్తంగా ఈ క్రీడా శిక్షణా శిబిరాలను వ్యాయామ ఉపాధ్యాయులు ప్రారంభించి నిర్వహించడం జరుగుతుం దని ఇందుకోసం ప్రత్యేకంగా 3.50 లక్షల రూపాయలు నిధులను సైతం ప్రభుత్వం వెచ్చించి క్రీడా సామాగ్రిని సమకూర్చారని, వ్యాయామ ఉపాధ్యాయులకు కూడా 2000 రూపాయలు చొప్పున శిక్షణా బృతిని సైతం ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోను గౌరీశ్వరి, నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిధులు, నాయకులు, క్రీడా సంస్థ అధ్యక్షులు, సభ్యులు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుళ్లు, హోంగార్డులకు జోహార్లు...

విశాలాంధ్ర -సాలూరు టౌన్: నడినెత్తిన సూరీడు ఊపిరాడక చేస్తున్నా... తన ఉద్యోగ బాధ్యత ముందు ఇదో లెక్కా అంటూ వారు చేస్తున్న సేవలు వర్ణణాతీతం. ఈ ఏడాది వేసవిలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నాసరే.. ప్రధాన రహదారి మధ్యలో ట్రాఫిక్ రూల్స్‌ను ఎవ్వరూ అధిగ మించకుండా ట్రాఫిక్ పోలీసులు వారి ఉద్యోగ బాధ్యతను, ధర్మాన్ని వీడక వీరు చేస్తున్న సేవలకు సెల్యూట్... వివరా ల్లోకి వెళితే... గురువారం మధ్యాహ్నం సాలూరు పట్టణంలో ఎండ ఉష్ణోగ్రత అత్యధిక సంఖ్యలో నమో దైంది. అయితే పోలీస్ డిపార్ట్మెంట్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్స్, హోంగార్డులకు ఎంత ఎండైనా, వానైనా, ఆ రోడ్లమీద విధులను నిర్వహించాలి. అలాగే అక్కడున్న ప్రజలకు ఏమి జరగకుండా చూడవలసిన బాధ్యత వారిదే. దీనికి తోడు మండుటెండలోనే నిలబడి ట్రాఫిక్ ను కంట్రోల్ చేయాలి. ఉద్యోగం పట్ల వీరి బాధ్యత చూస్తున్న ఎవ్వరైనా వీరికి జోహార్లు చెప్పాల్సిందేనని ప్రజలు, అధికారులు, రాజకీయ నాయకులు అంటున్నారు.

ఆర్ఓఎఫ్ఆర్ పట్టాదారులకు పంట రుణాలు మంజూరు చేయాలి

విశాలాంధ్ర -పార్వతీపురం: ఆర్.ఓ.ఎఫ్.ఆర్ పట్టాదారులకు పంట రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కోరారు. ఆర్.ఓ.ఎఫ్.ఆర్ పట్టాదారులకు పంట రుణాలు మంజూరులో బ్యాంకర్లు వెనుకంజ వేస్తున్నారని, దీనిపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని ఆయన కోరారు. దీనిపై ప్రధాన కార్యదర్శి డా. కె.ఎస్. జవహర్ రెడ్డి స్పందిస్తూ వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేదికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బ్యాంకర్లు, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శితో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి తెలిపారు. జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గృహ నిర్మాణం, వ్యవసాయం తదితర అంశాలను సమీక్షించారు. జగనన్న పాల వెల్లువ క్రింద కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని ఆయన ఆదేశించారు. ఈవీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ , జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ప్రభాకరరావు, గృహ నిర్మాణ సంస్థ ఇంచార్జి ప్రాజెక్ట్ డైరెక్టర్ రమేష్, జిల్లా పశుసంవర్ధక అధికారి ఈశ్వరరావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా ఉద్యాన అధికారి కె.వి.ఎస్.ఎన్ రెడ్డి, జిల్లా సహకార అధికారి సన్యాసి నాయుడు, జిల్లా మత్స్య శాఖ అధికారి వి. తిరుపతయ్య, ఏపిఎంఐపి పిడి ఎల్. శ్రీనివాస రావు, జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, జిల్లా సర్వే సెటిల్మెంట్ అధికారి కె. రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మెగా జాబ్ మేళా

జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి సాయి కుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో ఉపాధికల్పనలో భాగంగా 10వ తరగతి నుండి యుజి, పిజి కోర్సులలో ఉత్తీర్ణత సాధించి వయస్సు 18 నుండి 30 సంవత్సరాల మధ్య ఉన్నటువంటి నిరుద్యోగ యువతీ యువకులకు ఈ నెల 19వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటల నుండి సీతంపేట ప్రభుత్వ ఐటీఐ కళాశాల నందు మెగా జాబ్ మేళ నిర్వహించడం జరుగుతుందని జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి సాయికుమార్ తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాకు 12 కంపెనీ ప్రతినిధులు హాజరై అర్హత కలిగిన అభ్యర్థులను వారి కంపెనీలో ఎంపిక చేసుకోవడం జరుగుతుంది. కావున ఆసక్తి కలిగిని నిరుద్యోగ యువత తమ వివరాలను ఏపీ ఎస్ ఎస్ డి సి వెబ్ సైట్ నందు తప్పనిసరిగా నమోదు చేసుకొని, రిఫరెన్స్ నెంబర్ తో పాటుగా రెస్యూమ్, ఆధార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు ఒరిజినల్ మరియు జెరాక్స్, 1 పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో ఉదయం 9గంటలకు మెగా జాబ్ మేళ జరుగు ప్రదేశంలో హాజరు కావలసినదిగా ఎపిఎస్ఎస్ డిసి జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి యు.సాయికుమార్ కోరారు. మరిన్ని వివరాలకు 7032060773, 6305110947 నందు సంప్రదించాలన్నారు.

పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలి

జిల్లా రెవెన్యూ అధికారి

విశాలాంధ్ర-పార్వతీపురం: జిల్లాలో ఈనెల 20న జరగబోవు గురుకుల పాఠశాలలు, రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల్లో ప్రవేశ పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు అధికారులకు ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తో కలసి పరీక్ష ఏర్పాట్లు సమీక్షించారు. ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ జిల్లాలో 8 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాలలో ఫస్ట్ ఎయిడ్ కిట్లను, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. పురపాలక శాఖ అధికారులు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మంచినీటిని అన్ని కేంద్రాల్లో ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద శానిటేషన్ చేసి, బ్లీచింగ్ వేయాలని ఆదేశించారు. పరీక్షలు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయని ఆ సమయం లో అన్ని పరీక్షా కేంద్రాల వద్దా 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఇద్దరు మహిళా పోలీసులు,ఇద్దరు కానిస్టేబుల్స్ ను నియమించాలని పోలీసు శాఖ అధికారులను కోరారు. ఇన్విజిలేటర్లు, సూపర్వైజర్లు, పరీక్షలకు హాజరు అయ్యే అభ్యర్థులు ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాలకు తీసుకురావద్దని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖ ను కోరారు. ఈసమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్.ప్రేమ్ కుమార్, జిల్లా కో-ఆర్డినేటర్ కె.రమణ, చీఫ్ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

మన్యంలో భారీ వర్షం

విశాలాంధ్ర-సీతంపేట: సీతంపేట మన్యం ప్రాంతంలో గురువారం సాయంత్రం వాతావరణం ఒకసారిగా మార్పు వచ్చి భారీ వర్షం కురవడంతో వాతావరణం చల్లబడి ప్రజలకు ఉపశమనం అందించింది తెలిపారు. ఈ మధ్యకాలంలో ఎండలు మన్యం ప్రాంతంలో 45 డిగ్రీలు పైబడి కాయడంతో వేసవి స్థానానికి గురై వేడి గాలులకు ప్రజలు అల్లాడిపోయి జీవనం కష్టంగా గడిపారు, ఈ ఎండలకు తోడుగా రాత్రి వేళల్లో విద్యుత్ కోతలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ఈ వర్షం కురవడంతో ప్రజలు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఉపాధిహామీపథకం పనులను పరిశీలించిన ఎంపిడిఓ

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని చిన్నారాయుడుపేట చెరువుల వద్ద జరుగుతున్న ఉపాధి హామీపథకం పనులను,కోనేరు పనులను ఎంపిడిఓ ప్రసాద్ గురువారం తనిఖీ చేసారు. మస్టర్లు తనిఖీలుచేసారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు వేతన దారులకు నిర్దేశించిన కూలీడబ్బులు వచ్చే విధంగా రెండు పూటలా పనులు చేయాలని కోరారు. కొలతలు ప్రకారం పనులు చేయాలని కోరారు.ఎండ తీవ్రతను గుర్తించి తగు జాగ్రతలు పాటిస్తూ పనులు చేయాలని కోరారు.వారితోపాటు ఉపాధి హామీ పథకం మండల స్టాఫ్, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధిహామీసిబ్బంది పాల్గొన్నారు.

కార్యదర్శులతో సమావేశం

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శిలతో సమావేశం నిర్వహించినట్లు ఎంపిడిఓ ప్రసాద్ తెలిపారు. గ్రామ పంచాయతీలో చేపట్టవలసిన వివిధ కార్యక్రమాలు గూర్చి చర్చించారు. ఈనెలలోఎమ్మెల్యే జోగారావు ఆధ్వర్యంలో వాలంటీర్ల సత్కారం గూర్చి చర్చించారు. మూడు చోట్ల కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనికి సంబంధించి ఏర్పాట్లు చేయాలని పంచాయతీ కార్యదర్శులకు తగు సూచనలు జారీ చేశారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు డిఐఒ తనిఖీ

విశాలాంధ్ర-కొమరాడ: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు తనిఖీ డాక్టర్ టి.జగన్మోహన్రావు గురువారం కూనేరు రామ భద్రపురం, కొమరాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు ఆకస్మికంగా సందర్శించారు. ఓపి రికార్డులను పరిశీలించి నమోదు చేసిన రోగాలను, అందుకు ఇచే చికిత్స వివరాలపై సిబ్బందిని ఆరా తీశారు. జ్వర లక్షణాలతో ఎవరు పిహెచ్సి కి వచ్చినా నిర్ధారణ పరీక్షలు ఖచ్చితంగా జరిపి ఆ గ్రామ వైద్య సిబ్బందికి తెలియజేసి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అనంతరం ఆయన వ్యాక్సిన్ నిల్వలు, భద్రపర్చే ఐఎల్ఆర్ లను తనిఖీ చేసి ఉష్ణోగ్రతను పరిశీలించారు. ఇన్వర్టర్ బ్యాటరీ పనితీరు ఎప్పటికప్పుడు పరిశీలించాలని, నిబంధ నలు ప్రకారం వ్యాక్సిన్ అమరిక ఉండాలని ఫార్మసిస్టు లను ఆదేశించారు. పిహెచ్సి ల్లో జరుగుతున్న నాడు-నేడు మరమ్మతుల పనులను ఈ సందర్భంగా పరిశీలించారు. మరమ్మతులు జరుగుతున్న నేపథ్యంలో వైద్య సేవలు అందజేయడంలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని డిఐఒ జగన్మోహనరావు వైద్య సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం ఆయన సీతమాంబపురం లో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేశారు. వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సిహెచ్. అరుణ్ కమార్,సూపర్ వైజర్స్ బంగారుబాబు, లక్ష్మణ మూర్తి,ఆదిలక్ష్మి, వైద్య సిబ్బంది,104 సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

తేనెటీగలదాడిలో ఉపాధి కూలీలకు గాయాలు

విశాలాంధ్ర-కురుపాం: తేనె టీగలు దాడిలో పలువురు ఉపాధి కూలీలు కు గాయాలయ్యాయి. గురువారం స్థానిక ఏకలవ్య పాఠశాల సమీపంలో ఉపాధిహామీ పనులు చేస్తున్న సమయంలో కూలీలపై తేనెటీగలు దాడి చేసాయి.ఈ దాడిలో శివన్నపేట కి చెందిన బి. గౌరీ, ఎం.లక్ష్మీ, ఎం. జగదీశ్వరి, బి. విగ్నేశ్వర రావుకి కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రం కు తరలించి వైద్య సేవలు అందించారు. మరికొందరు ఇళ్ళు కు పరుగులు తీసి స్వయంగా వైద్యం చేసుకున్నారు. జిల్లా పరిషత్ కోఆప్షన్ మెంబర్ షేక్ నిషార్ బాధితులను ఆసుపత్రిలో పరామర్శించారు.

పెద్దమనిషిగా వెళ్లిన వ్యక్తిపై దాడి సరికాదు

ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వెలగాడ



విశాలాంధ్ర-బెలగాం : బలిజిపేట మండలం పెద్దింపేట గ్రామంలో మంగళవారం రాత్రి కెంగువ తవిటమ్మ, మంతిని గౌరీ శంకర్ ప్రక్క ఇండ్ల వారి మధ్య జరుగుతున్న గొడవలో ఇరువురికి గొడవలు ఎందుకని సర్ది చెప్పే సమయంలో పెద్ద మనిషిగా వెళ్లిన రైతు సంఘం నాయకుడు మజ్జి దుర్గారావుపై కెంగువ తవిటమ్మకు చెందిన బంధువులు వంగర మండలం కొత్తవలస గ్రామానికి చెందిన పెంకి శ్రీనివాసరావు మరి కొంతమంది దాడికి పూనుకోగా దుర్గారావు గాయాల పాలయ్యారని ప్రస్తుతం పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దుర్గారావును గురువారం రైతు సంఘం జిల్లా అధ్యక్షులు శ్రావణ్ కుమార్ సంఘ నాయకులు వెలమల సత్యనారాయణలు పరామర్శించి ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. గొడవలు పడుతున్న సమయంలో సర్ది చెప్పే పెద్ద మనుషులపై దాడి చేయడం సరికాదని దీనిపై పోలీసు వారు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పర్యావరణ పరిరక్షణే భవిష్యత్తరాలకు రక్షణ

సాలూరు రేంజర్ రామారావు

విశాలాంధ్ర:-సాలూరు రూరల్: పర్యావరణ పరిరక్షణే భవిష్యత్తరాలకు రక్షణ అని ఫారెస్ట్ రేంజర్ కారు రామారావు అన్నారు.జూన్ 5 వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవ నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణ పై ప్రజలందరకీ అవగాహన కల్పిస్తున్నామన్నారు.అందులో భాగంగా గురువారం పట్టణం లో 14 వ వార్డు పరిధిలో ప్రజలకు అవగాహన కల్పించామన్నారు.పర్యావరణ పరిరక్షణకు అనుకూలంగా ఉండేలా ప్రజల జీవన విధానంలో మార్పులు చేసుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకం వలన కలిగే నష్టాలను వివరించారు. పర్యావరణ పరిరక్షణకు తనవంతు సహకారం అందిస్తామంటూ స్థానిక ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు.విద్యుత్ తో పాటు నీటిని పొదుపుగా వాడటాన్ని అంతా అలవాటు చేసుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో ఆయనతో పాటు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు గంగరాజు,దేవరాజు,ఫారెస్ట్ సిబ్బంది త్రినాథ్,శ్రీకాంత్,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు....

రెస్లర్ల పై లైంగిక వేధింపులకు పాల్పడ్డ బీజేపీ ఎంపీ ని అరెస్ట్ చేయాలి

ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, సిటూ, ఐద్వా

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : క్రీడాకారులని లైంగికంగా వేదిస్తున్న రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషన్ చరణ్ సింగ్ ని అరెస్ట్చేయాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విజయనగరం కాంప్లెక్స్ వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్ ఎం సౌమ్య, ఐద్వా జిల్లా కార్యదర్శి రమణమ్మ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎన్ రుద్రప్రసాద్ మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీ లో గత 25 రోజులుగా మహిళా రెస్లర్లు తమపై జరిగిన లైంగిక వేధింపులకు నిరసనగా జంతర్ మంతర్ వద్ద ఆందోళన నిర్వహిస్తున్నారని, దేశ ప్రతిష్ట ని పెంచే మన క్రీడాకారులు తమకు అన్యాయం జరిగిందని ఇన్ని రోజులుగా పోరాడుతుంటే వాళ్ళకి న్యాయం చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం తిరిగి క్రీడాకారుల పైనే దాడులు చేయడం హేయమైన చర్య అని విమర్శించారు. 75 ఏళ్ల స్వతంత్ర భారత దేశంలో సామాన్య మహిళలకే కాదు మహిళా క్రీడాకారులకు కూడా రక్షణ లేకపోవడం సిగ్గు చేటు అని విమర్శించారు. ఫోక్సో, నిర్భయ చట్టాలని అమలు చేసి బ్రిజ్ భూషన్ ని అరెస్ట్ చేసి మహిళా రెస్లర్ల కు న్యాయం చేయాలని కోరారు. ఇప్పటికే ఈ ఆందోళనకు ప్రపంచం వ్యాప్తంగా మద్దతు లభిస్తుందని , దేశంలో ఉన్న ప్రజలందరిని ఏకం చేసి ఆందోళన ను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే రైతులు , కార్మికులు ,మహిళలు , విద్యార్థులు ,యువజనులు ,క్రీడాకారులు వారి పక్షాన రోడ్డు ఎక్కి ఆందోళనలో పాల్గొంటున్నారని, మహిళా రెస్లర్లకు న్యాయం జరగని యెడల వచ్చే ఆందోళనకు కేంద్ర ప్రభుత్వం మెడలు వంచక తప్పదని హెచ్చరించారు. భవిష్యత్తులో క్రీడాకారులకు అండగా జరిగే ఆందోళనలకు అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ వెంకటేష్, పి రామ్మోహన్ సిహెచ్ హరీష్, సిఐటియు పట్టణ అధ్యక్షులు రమణ, చినబాబు రవికుమార్, హర్ష, వెంకీ, లక్ష్మణ్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు తాటి నాయుడు, సతీష్, సమీర కళ్యాణి, లావణ్య, పైడి, మణికుమార్, వాసు, దేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన రైతుల ఫిర్యాదు పై ఆర్డిఓ దర్యాప్తు

విశాలాంధ్ర-సాలూరు రూరల్: మండలంలో దత్తివలస, మామిడిపల్లి రెవిన్యూ పరిధిలో ప్రభుత్వ చెరువులు, భూములు అన్యాక్రాంతం అయ్యాయని స్థానిక గిరిజనులు స్పందనలో పిర్యాదు చేశారు. పై పిర్యాదుపై విచారణ చేపట్టేం దుకు ఆర్డిఓ హేమలత,రెవిన్యూ సిబ్బందితో కలసి బుధవారం సాలూరు మండలం దత్తివలస విచ్చేశారు.పిర్యాదు చేసిన గిరిజన రైతులు కోట చిన్నయ్య,బొమ్మి రామస్వామి, మజ్జి సీతయ్య,మజ్జి నారాయణ,గొమ్మి వెంకటస్వామి లతో మాట్లాడి వివరాలను సేకరించారు.వీరంతా తమకు పూర్వీకుల నుంచి వచ్చిన భుమితో పాటు,భూమిలేని నిరుపేద రైతులకు ప్రభుత్వం గతంలో ఇచ్చిన భూములు కూడా వేరే వారి ఆక్రమణలో ఉన్నాయని తెలిపారు.తమ భూములు తమకు ఇప్పించాలని వేడుకున్నారు.అంతేకాకుండా 17 ప్రభుత్వ చెరువులను కొంతమంది భూస్వాములు ఆక్రమించుకున్నారని తెలిపారు. విలువైన ప్రభుత్వ భూములను గుర్తించి స్వాధీనం చేసుకోవాలని కోరారు.దీనిపై ఆర్డిఓ స్పందిస్తూ 17 చెరువులను గుర్తించి సమగ్ర నివేదికను తనకు అందించాలని తహశీల్దారు ను ఆదేశించారు.చెరువుల భౌండరీలను గుర్తించి సర్వేరాళ్లను పాతిపెట్టాలన్నారు.సాలూరు పట్టణానికి చెందిన ఇప్పిలి.రాజేశ్వరి మాట్లాడుతూ తాము 20 ఎకరాల జిరాయితీ భూమిని వేరే వారికి అమ్మగా మా దగ్గర మిగిలిఉన్న భూమిని కొంతమంది ఆక్రమించుకున్నారన్నారు.తమకు న్యాయం చేయాలని కోరారు.మూడురోజుల్లో ఈ సమస్యని పరిష్కరించాలని ఆర్డిఓ హేమలత, తహశీల్దారుకు రామస్వామికి ఆదేశించారు.ఈ కార్యక్రమం లో రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అనధికారిక విద్యుత్ వినియోగిస్తే తగుచర్యలు

విశాలాంధ్ర-తెర్లాం: మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు మరియు జూనియర్ లైన్మెన్లతో గురువారం సమీక్షను నిర్వహించిన ఎంపీడీఓ ఎస్. రామకృష్ణ, ఈ సందర్భంగా కార్యదర్శుల తోను, జూనియర్ లైన్మెన్లతో ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని, చెత్త నుండి సంపద కేంద్రములు తక్షణమే ఆచరణలోనికి తీసుకురావాలని, చుట్టు పరిసరప్రాంతాలలో పిచ్చి మొక్కలు ఉన్నట్లు ఐతే వాటిని తొలగించి శుభ్రంగా వుంచాలని కార్యదర్శులకు ఆదేశించారు. మరియు పంచాయతీలలో అనధికారిక విద్యుత్ వినియోగం జరిపినవారిపై తగుచర్యలను తీసుకోవలసినదిగా మరియు ప్రభుత్వ కార్యాలయాలలో విధ్యుత్ మీటర్లు లేకపోయినట్లు ఐతే తక్షణమే ఏర్పాటు చేయాలని, సచివాలయం పరిధిలో ప్రజలకు అందుబాటులో వుండాలని జె.ఎల్.ఎమ్.లకు ఆదేశించారు.

వేసవి విజ్ఞాన శిబిరంలో కవితలు

విశాలాంధ్ర-తెర్లాం: తెర్లాం శాఖా గ్రంధాలయం లో గురువారం వేసవి విజ్ఞాన శిబిరం సందర్భం గా స్థానిక హైస్కూల్ టీచర్ టి.తిరుపతిరావు తెలుగు మాస్టారు స్వాతంత్ర సమరయోధులపై కవితలు నిర్వహించారు. గాంధీ, నెహ్రూ, టంగుటూరు, మొదలగు నాయకులపై కవితాంగం చేశారు.మరికొన్ని గేయాలను ఆయన విద్యార్థులకు ఆలపించారు.మరియు స్థానిక హైస్కూల్ ఇంగ్లీష్ టీచర్ జి.బ్రహ్మాజీ మాట్లాడుతూ ప్రతి రోజూ గ్రంధాలయం నాకు విద్యార్థులు అందరూ తప్పనిసరిగా రావాలని సూచించారు.ప్రతి రోజూ ఇంగ్లీష్ పుస్తకాలు మరియు డిక్షనరీ లో ఉన్న పదాలు నేర్చుకోవాలి అని ఆయన సూచించారు.ఈ కార్యక్రమానికి 28 మంది పిల్లలు పాల్గొన్నారు.మరియు ఆటలు ఆది చడం కూడా జరిగింది అని స్థానిక గ్రంధాలయ అధికారి సి.హెచ్.కృష్ణ మూర్తి తెలిపారు.

ఎంపిపి స్కూల్ ను పరిశీలించిన ఎంఈఓ త్రినాధ్

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో కుసుమూరు ఎంపియుపి స్కూల్ ను నందబలగ ఎంపిపి స్కూల్ ను పరిశీలించిన ఎంఈఓ జే .త్రినాధరావు. ఈ కార్యక్రమంలో లో ఐ ఎఫ్ పి మరియు స్మార్ట్ టీవీ పని ఎస్టిమేషన్ ను మరియు నాడు నేడు ఫేస్ 2 ఏ డబ్ల్యు సి రిపైర్స్ ను ఎస్టిమేషన్ వేశారు.అలాగే ఫేస్ 2 నాడు నేడు పనులకు పూర్తి చెయ్యడానికి కావలసిన ఇంస్ట్రక్షన్ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో హెచ్ ఎం , ఈ ఏ పాల్గొన్నారు.

ఎస్.కోటలో ఈదురుగాలులతో భారీ వర్షం

చంద్రబాబు నాయుడుకి స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన భారీ ఫ్లెక్సీలు నేలమట్టం

విశాలాంధ్ర-శృంగవరపుకోట : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఎస్.కోట పట్టణానికి గురువారం సాయంత్రం విచ్చేస్తున్న సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, ఆమె వర్గీయులు, నియోజకవర్గ టీడీపీ యువనేత గొంప కృష్ణ, ఆయన వర్గీయులు ఏర్పాటు చేసిన స్వాగత ద్వారాలు, రోడ్డుకు ఇరువైపులా కట్టిన భారీ ఫ్లెక్సీలు చిన్నపాటి వర్షంతో కూడిన భారీ ఈదురు గాలులకు రోడ్డుపై కూలిపోగా..మరికొన్ని వాలిపోయాయి. మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఎస్.కోట విచ్చేస్తున్నందున పార్టీ శ్రేణులు మూడు, నాలుగు రోజుల నుండి తమ శక్తికి మించి విస్తృత ఏర్పాట్లు చేశారు. గురువారం మధ్యాహ్నం అప్పటిదాకా అధిక ఉష్ణోగ్రతతో కూడిన ఎండ స్థానంలో మేఘాలు దట్టంగా అలుముకుని భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం ధాటికి ఫ్లెక్సీలు, స్వాగత ద్వారాలు, లైటింగ్ సెట్లు కూలిపోవటం పట్ల నాయకులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఇక గత టీడీపీ ప్రభుత్వం చివరి రోజుల్లో, ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో.. ముఖ్యమంత్రి హెూదాలో నారా చంద్రబాబు నాయుడు ఎస్.కోట పట్టణంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఆ సమయంలో కూడా భారీ వర్ష భీభత్సంతో టెంట్లు కూలిపోయాయి. అయితే సభ మాత్రం యధావిధిగా జరిగింది. గురువారం కూడా వర్షం, గాలులు తెరిపిచ్చి ఎండ మళ్లీ ఎక్కడంతో టీడీపీ శ్రేణులు ఊపిరి పీల్చుకున్నారు. ఇదిలావుండగా రోడ్డుపై కూలిన ఫ్లెక్సీలు, స్వాగత ద్వారాలు, లైటింగ్ టవర్లను యుద్ధప్రాతిపదికన పక్కకు తొలగించే పనులను పార్టీ నాయకులు దగ్గరుండి చేయించారు.

ఇప్పల పోలమ్మ పండుగకు అన్ని ఏర్పాట్లు

దర్శనాలు ప్రశాంతంగా జరిగేలా ఏర్పాట్లు: ఆర్డీఓ హేమలత

విశాలాంధ్ర-పార్వతీపురం: పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో ఈనెల 28నుండి 30వరకు జరిగే శ్రీశ్రీశ్రీ ఇప్పల పోలమ్మ అమ్మవారి పండుగ సందర్భంగా దర్శనాలు ప్రశాంతంగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని రెవిన్యూ డివిజినల్ అధికారి కె.హేమలత తెలిపారు.గురువారం తన కార్యాలయంలో శ్రీశ్రీశ్రీ ఇప్పల పోలమ్మ గ్రామ దేవత పండుగ సందర్భంగా ఊరేగింపు, దర్శనాలకు చేయవలసిన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో రెవిన్యూ డివిజినల్ అదికారి కె.హేమలత మాట్లాడుతూ ప్రతీ మూడు సంవత్సరాలకు ఒకసారి జరిగే గ్రామదేవత పండుగ కోవిడ్ మూలంగా ఆరు సంవత్సరాల తరువాత నేడు జరుపుతున్నారని, చాలా సంవత్సరాల తరువాత పండుగ జరుగుతున్నందున ప్రజలు అధిక సంఖ్యలో హాజరవుతారని తెలిపారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని అన్ని శాఖలు కలిసి సమన్వయంతో పనిచేసి పండుగను విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. పండుగలో శాఖల వారీగా చేపట్టవలసిన పనులను కేటాయించారు.మంచినీరు సరఫరా, శానిటేషను పనులు పంచాయతీరాజ్, మునిసిపల్ శాఖలు కలిసి ఏర్పాట్లు చేయాలన్నారు.పండుగ మూడురోజులు మంచినీటి సరఫరా అంతరాయం లేకుండా చూడాలని, శివారు ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీరు పంపిణీ చేయాలన్నారు. పంపుహౌస్ వద్ద కరెంటుయిబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. శానిటేషనుకు అవసరమైన అదనపు సిబ్బందిని తీసుకు రావాలని తెలిపారు. బందో బస్తుకు సంబంధించి అదనపు సిబ్బందిని నియమించాలని, ఊరేగింపు రూటు, సాధారణ ప్రజల ఆలయ దర్శనాలు, ముఖ్యుల దర్శనాలలోయిబ్బందులు లేకుండా పోలీసు అదికారులు పర్యవేక్షించాలని, అందుకు అవసరమైన రూటుమ్యాపు వివరాలు పోలీసులకు అందించాలని పండుగ నిర్వాహకులకు సూచించారు. విద్యుత్ అదికారులు పండుగ మూడురోజులు విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని,ముందుగానే ఉన్నతాధికారులతో మాట్లాడి అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. స్థానిక తహశీల్దారు మిగిలిన శాఖలతో సమన్వయం చేసుకోవాలని, ముఖ్యుల దర్శనాలకు ఏర్పాట్లు చూసుకోవాలని తెలిపారు. రోడ్డుభవనాల శాఖ రధాలు తిరిగే రూటులలోరోడ్డురిపేర్లు చేయాలన్నారు. పార్కింగు,రవాణా సదుపాయాలు, వైద్యశిభిరాలు ఏర్పాట్లు తదితర ఏర్పాట్లు ఆయాశాఖలు చూసుకోవాలని తెలిపారు. ప్రతి శాఖ వారు చేస్తున్న ఏర్పాట్ల వివరాలతో 27వ తేదీన నిర్వహించే సమావేశానికి హాజరుకావాలని తెలిపారు. సమావేశంలో సర్కిల్ ఇనస్పెక్టరు కృష్ణారావు, మున్సిపల్ కమీషనరు జె.రామఅప్పలనాయుడు, జిల్లా ఎండోమెంటు అదికారి డి.వి.వి.ప్రసాదరావు, ఉత్సవ కమిటీ సభ్యులు, విద్యుత్,రోడ్డుభవనాలు మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

నవధాన్యాలు సాగుతో నేల సారవంతం

- మండల వ్యవసాయాధికారి రవీంద్ర
- ఆర్బీకేలకు నవధాన్యాల కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: మండలం లోని సంతగయిరమ్మపేట రైతు భరోసా కేంద్రం వద్ద ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నవధాన్యాలను కలిపి కిట్లుగా తయారుచేసి విజయనగరం ప్రకృతి వ్యవసాయ డిపిఎం, ఎస్ కోట మండల వ్యవసాయ అధికారి రవీంద్ర ఆధ్వర్యంలో రైతులకు, యస్.కోట పరిధిలో ఉన్న అన్ని ఆర్బీకేలకు నవధాన్యాల కిట్లను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీపీఎం ఆనందరావు, ఏవో రవీంద్ర మాట్లాడుతూ నవధాన్యాలను 20 నుంచి 30 రకాల విత్తనాలను సేకరించి 10 కేజీల చొప్పున నవధాన్యాల కిట్లుగా తయారు చేశారని తెలిపారు. ఈ కిట్లను మే, జూన్ నెలలో కురిసే వర్షాలకు పొలంలో దుక్కు చేసి వెద జల్లుకోవాలని సూచించారు. తరువాత 45 రోజులు నుండి 50 రోజులకు వచ్చిన నవధాన్యాల పచ్చిరొట్ట పైరును నేలలో కలియదున్నుకోవాలి. అలా చేయటం వలన నేలలో అనేక రకాల సూక్ష్మజీవులు పెంచుకొని పంటకు తగిన పోషకాలు లభిస్తాయని, ఇలా లభించిన పోషకాలతో పంటను ఆరోగ్యంగా పెంచుకోవచ్చన్నారు. అలాగే పంటలో వచ్చు కలుపు మొక్కలు తగ్గుతాయని చెప్పారు. రైతుకు యూరియా, డిఏపి లాంటి రసాయనక ఎరువులు ఖర్చు తగ్గుతుందన్నారు. రసాయనిక పురుగుమందులు ఖర్చు తగ్గుతుంది, ఆరోగ్యవంతమైన పంట పండడం వలన రైతుకు ఆరోగ్యకరమైన ఆహారం దొరుకుతుంది. కావున మండలంలో ఉన్న రైతులందరూ కూడా నవధాన్యాల సాగును చేపట్టాలని డీపిఎం ఆనందరావు, ఏవో రవీంద్ర వివరించారు. రైతుకు కావలసిన నవధాన్యాల కిట్లను మండలానికి సంబంధించిన ప్రకృతి వ్యవసాయ సిబ్బంది 10 కేజీల నవధాన్యాల కిట్టును 650 రూపాయలకు అందజేస్తారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతు భరోసా కేంద్రం సిబ్బంది రవి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎస్.నాగమణి, ఈశ్వరమ్మ, సింహాచలం, ఐసిఆర్పి నాని, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

కొఠారి కమిషన్ సిఫార్సులు పార్లమెంట్లో చట్టం చేసినా అమలేది ?

విశాలాంధ్ర-తెర్లాం/బాడంగి: మానవ హక్కుల విడత ఉమ్మడి జిల్లా కన్వీనర్ బి.రామినాయుడు ఒక సమావేశం లో మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుంచి కేంద్ర ప్రభుత్వ నిరక్షరాస్యత నిర్మూలించ దానికి అనేక కమీషన్ లు వేసిన చిత్తశుద్ధి తో ఏమి చేయలేదని , కొఠారి కమిషన్ సిఫార్సు లు అన్ని 1966లో పార్లమెంట్ లో చట్టం చేసినా నేటి కి అమలుచేయలేదని అన్నారు. ఎన్ ఈ పి 2020 ను అమలుచేస్తే మొత్తం విద్యా ప్రైవేటీకరణ చేయబడు తుందని అన్నారు. ప్రాథమిక, మాధ్యమిక కళాశాల లు కార్పొరేట్ విద్యలో కి వెళ్లాయి అని ఇంకా ఉన్న ప్రభుత్వ విద్యలు కూడా కార్పొరేట్ విద్య లోకి వెళ్ళే అవకాశం ఉందని, ఈనాడు కేంద్ర ప్రభుత్వం ఎన్ ఈ పి 2020లో 8 వ తరగతి నుంచి కూడా ఏ వృత్తి లో వాళ్ళకి అభివృద్ధి ఉందో వాళ్ళని స్కూల్ బయట 10 రోజులు ఉంచాలని ఒక వివాదం ఉందని ఇది ప్రమాద కరం అయినది అని, అలాగే డిఎస్సీ ద్వారా ఉపాధ్యాయ రిక్రూట్మెంట్ ఉండదని అది రాజకీయ నాయకులు చేతుల్లోకి వెళుతుంది అని తెలిపారు. డిగ్రీ కూడా మూడేళ్ల పూర్తికాకపోయినా ఏడాది లో మానివేసిన సర్టిఫికేట్ ఇస్తామని చెప్తున్నారని 4 సంవత్సారాలు ఆనర్స్ డిగ్రీ పెట్టి అదికూడా ఎప్పుడు మానేసిన సర్టిఫికేట్ ఇస్తామని చెప్తున్నారని ఇవి చాలా ప్రమాదకరం అయిన అంశాలు అని తెలిపారు.ఉపాధ్యాయ అధికార రంగం నామ మాత్రం గా ఉందని రాజ కీయ నాయకులు చెప్పిందే వేదం ల చలామణి అవుతుందని తెలిపారు. ఇటువంటి కమిటీలకు విద్యను అప్పగించకుండా జిల్లా స్థాయి విద్యా బోర్డుకు అమలు చేసి స్వతంత్ర విద్యా ను అమలు చెయాలని కోరారు. ఇలా చేస్తేనే పేద విద్యార్థులకు విద్యా అందుతుందన్నారు.అన్ని ప్రభుత్వ యాజమాన్యం లో ఉన్న పాఠశాలలు అంటే ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, మోడల్ స్కూల్స్, సాంఘీక సంక్షేమ పాఠశాలలు, అన్ని ఒకే యాజమాన్యం కింద తెచ్చి నియామకాలు, పదోన్నతులు బదిలీ చేయాలని కోరారు. వెంటనే ఆ ఖాళీలు భర్తీ చెయ్యాలని కన్వీనర్ బి.రామినాయుడు గురువారం తెలిపారు.

అవినీతి అక్రమాలపై ఫిర్యాదు

విశాలాంధ్ర-నెల్లిమర్ల: నెల్లిమర్ల నియోజకవర్గంలో ప్రజా సమస్యలు, వైసిపి నాయకులు అవినీతిపై నెల్లిమర్ల పోలీస్టేషన్ లో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బూర్లే శ్రీధర్ గురువారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ నెల్లిమర్ల నియోజకవర్గంలో ప్రజాసమస్యలు, అధికార పార్టీ అవినీతి అక్రమాలపై ప్రజలు నుంచి వినతులు స్వీకరించినట్లు చెప్పారు. ముఖ్యంగా నెల్లిమర్ల నగరపంచాయతీ వాసులకు ఇళ్ల పట్టాలు ఇచ్చి స్థలాలు చూపించలేదని చెప్పారు. అలాగే టిడ్ కో ఇళ్లకు బ్యాంకు రుణాలు తీసుకుని చెల్లింపులు చేసినా ఇళ్లు అప్పగించలేదన్నారు. అలాగే ఇసుక అక్రమ తవ్వకాలు తదితర సమస్యలపై ఫిర్యాదులు అందినట్లు చెప్పారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి శంకరరావు, నారాయణ మూర్తి, సురాల సూర్యనారాయణ పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరంలో క్రీడాకారులకు దాతలు గ్రుడ్లు, పాలు పంపిణీ

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరుగుచున్న వేసవి బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరాన్ని గుడ్డు, పాలు అందజేస్తున్న దాతలు ఉప్పల రాజేష్, రేపాక సురేంద్ర, కాపుగంటి పవన్, డాక్టర్ శ్రీనివాసరావులు శిక్షణ శిబిరాన్ని గురువారం సందర్శించారు. కాసేపు క్రీడాకారులు చేస్తున్న సాధనను పరిశీలించారు. క్రీడాకారులతో బ్యాడ్మింటన్ కోచింగ్ క్యాంపు ఎలా జరుగుతుంది? ఎట్లా కోచింగ్ ఇస్తున్నారో తెలుసుకున్నారు. అనంతరం క్రీడాకారులకు వారి చేతుల మీదుగా గుడ్డు, పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాపుగంటి సతీష్, రిటైర్డ్ ఆర్మీ వెంకట్రావు, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు, కోచ్ లు బి.హారిక, పి.మౌనిక, యోగా కోచ్ కళ్యాణి, క్రీడాకారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి : ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రజలు మాత్రమే వైద్యం చేపించుకుంటారనేది జగమెరిగిన సత్యం అయినప్పటికి వైసీపీ ప్రభుత్వంలో ఒక ఎమ్మెల్యేగా కొనసాగుతూ ఉన్నత స్థానంలో ఉన్నప్పటికీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ఒక సాధారణ వ్యక్తి వలె ప్రభుత్వ ఆసుపత్రుకి వెళ్లి దంత చికిత్స (క్లినింగ్) చేయించుకున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ప్రభుత్వాసుపత్రిల్లో అన్ని రకాల సేవలు అందుబాటులో ఉన్నాయి కనుక తాను చికిత్స కోసం ఏమాత్రం ఆలోచించకుండా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేసుకున్నాని తెలిపారు.ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యసేవలు అందించాలన్నదే మా వైసీపీ ప్రభుత్వ సంకల్పం అని ఆయన పేర్కొన్నారు.

50 శాతం రాయితీతో పచ్చిరొట్ట విత్తనాలు

విశాలాంధ్ర-దత్తిరాజేరు: మండలం లో గల రాజుల రామచంద్రపురం గ్రామ రైతు భరోసా కేంద్రంలో గురువారం మండల వ్యవసాయాధికారి ఎం అనురాధ భూమికి సత్తువ చేసే పచ్చిరొట్ట విత్తనాలు జీలుగ, కట్టిజనుము విత్తనాలు 50 శాతం రాయితీతో విత్తనాలు రైతు భరోసా కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పచ్చిరొట్ట విత్తనాలు చల్లిన 45 రోజుల తర్వాత వర్షం పడినా, పడకపోయినా భూమిలో కలియదున్నటం వలన భూమిలో ఉండే పోషకాలతో పాటు పచ్చి రొట్ట ప్రస్తుతం ఖరీఫ్ లో వేయదలచిన వరి పంటకు పోషకాలు సమృద్ధిగా అందడంతో పాటుగా ఎరువులు వేసే ఖర్చు తగ్గుతుందని అన్నారు.10 కేజీలు జీలుగు విత్తనాలు ధర.395,10 కేజీలు కట్టిజనుము 420,8 కేజీలు పిల్లి పెసర 388.రూపాయలు. పైన తెలిపిన విత్తనాలు కావలసిన రైతులు తమ ఆధార్ కార్డు,1బి, మొబైల్ నెంబర్ తో రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని కోరారు.

25, 27తేదీల్లో విద్యార్థులకు, హెచ్.ఎంలకు సత్కారం : డిఈఓ

విశాలాంధ్ర-పార్వతీపురం: పదవ తరగతి పరీక్షలలో శతశాతం ఫలితాలు సాధించిన హైస్కూల్ల ప్రధానోపాధ్యాయులు, ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థినీ,విద్యార్థులకు సత్కార కార్యక్రమం జిల్లా స్థాయిలో ఈనెల 27న, శాసనసభ నియోజకవర్గం స్థాయిలో 25న నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్.ప్రేమ్ కుమార్ తెలిపారు. గురువారం రాష్ట్ర విద్యా శాఖ మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారని, ఆయన అదేశాలు మేరకు 25, 27 తేదీల్లో నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.ముందుగా నిర్ణయించిన 19న జరగాల్సిన కార్యక్రమం వాయిదా పడిందన్నారు. దీన్ని హెచ్ ఎం లు గమనించాలని కోరారు.

జెడ్పీ టీచర్లను ఎంఈఓ లుగా నియమించడం హర్షణీయం

అదే రీతిలో ప్రభుత్వ టీచర్లకు కూడా న్యాయం చెయ్యాలి

ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్రఅధ్యక్షుడు సామల

విశాలాంధ్ర-పార్వతీపురం: విద్యాశాఖలోజడ్పీ యాజమాన్యం పరిదిలో పనిచేస్తున్న టీచర్లను ఎంఈఓ-2 పోస్టులలో నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం హర్షణీయమని ఏపీ ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం హర్షం వ్యక్తం చేశారు. విద్యాశాఖ లో మెరుగైన పర్యవేక్షణకోసం, ప్రభుత్వం చేపడుతున్న పలు విద్యాసంక్షేమ పథకాలను సక్రమంగా అమలు పరిచేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నూతనంగా 679 ఎంఈఓ పోస్టులను మంజూరు చేశారన్నారు. ఈపోస్టులను జడ్పీ హెచ్ఎం లతో భర్తీచేయడంవల్ల అదే సంఖ్యలో స్కూల్ అసిస్టెంట్ క్యాడర్ టీచర్లకు హైస్కూల్ హెచ్ ఎం ప్రమోషన్స్ లభిస్తాయ న్నారు. ఇదేసందర్భంలో ప్రస్తుతం విద్యాశాఖలో ఖాళీగాఉన్న ఎంఈఓ పోస్టులను ప్రభుత్వ టీచర్లకు ఇచ్చినట్లయితే ఇరు మేనేజ్మెంట్ టీచర్లకు సమన్యాయం జరుగుతుందన్నారు. లేకుంటే ప్రభుత్వ టీచర్లకు నష్టం జరుగుతుందని తెలిపారు. దీనిపై రాష్ట్ర విద్యాశాఖమంత్రి, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ తగురీతిలో చర్యలు తీసుకోవాలని కోరినట్లు సామల తెలిపారు.

అంగన్వాడి ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర-సీతంపేట: సీతంపేట, వీరఘట్టం ఐసీడీఎస్ ప్రాజెక్టులలో ఖాళీగా ఉన్న పోస్టులకు గురువారం ఐటిడిఎలోని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు.మొత్తం 11 పోస్టులకు గాను 44 మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకొన్నారు. వీరఘట్టం ప్రాజెక్టులో 3 హెల్పర్ పోస్టులకు గాను 16 దరఖాస్తులు వచ్చాయి. సీతంపేటలో 2 అంగన్వాడీ వర్కర్ పోస్టులకు 10 దరఖాస్తులు, 4 హెల్పర్ పోస్టులకు 18 దరఖాస్తులు వచ్చాయి. 2 మినీ అంగన్వాడీ వర్కర్ పోస్టులకు పూర్తిగా దరఖాస్తులు రాలేదని పీవో తెలిపారు.హాజరైన 44 మంది అభ్యర్థులకు ఐటిడిఎ పీవో కల్పన కుమారి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, డీఎంహెచ్ వో జగన్నాధరావు, ఐసీడీఎస్ పీడీ విజయగౌరి, సీడీపీవోలు, రంగలక్ష్మి ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈదురుగాలులకు 31 విద్యుత్ స్తంభాలు నేలమట్టం

విశాలాంధ్ర- శృంగవరపు కోట : ఎస్.కోట మండల పరిధి గ్రామాల్లో గురువారం మధ్యాహ్నం భారీ ఈదురు గాలులతో కూడిన వర్షానికి ఎస్.కోట పట్టణంలో 3, బొడ్డవర పరిధిలో 28 మొత్తం 31 విద్యుత్ స్తంభాలు నేల కూలాయి. అలాగే విశాఖ-అరకు ప్రధాన రహదారిలో భారీగా చెట్లు కూడా పడిపోయాయి. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఏఈ రవికుమార్ విశాలాంధ్ర ప్రతినిధితో మాట్లాడుతూ మండలంలో పని చేస్తున్న విద్యుత్ హెల్పర్లు, లైన్ మెన్లు, లైన్ ఇన్స్పెక్టర్ అందరినీ యుద్ధప్రాతిపదికన నేల కూలిన విద్యుత్ స్తంభాలను రాత్రి 12గంటల్లోగా పునరుద్ధరణ పనులు పూర్తి చేసి సరఫరా ఇస్తామని తెలిపారు. కాగా రోడ్లపై కూలిన చెట్లను తొలగించే పనులు కూడా స్థానికులు చేపట్టారు.

సైకో జగన్ పాలనకు, వైసీపీకి అంతిమయాత్ర కట్టండి

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : సైకో జగన్ అసమర్థ పాలనకు చరమగీతం పాడాలని, వైఎస్సార్సీపీకి అంతిమయాత్ర కట్టాలని, ఈ సైకో పార్టీ రాష్ట్రం నుండి వెల్లగొట్టేలా పరుగులు పెట్టించాలని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు పిలుపునిచ్చారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఎస్.కోటలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు రోడ్డు షో, కాలేజీ మైదానం ఎదురుగా బహిరంగ సభను గురువారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రానికి పెట్టుబడులు రావాలన్నా, యువతకు ఉద్యోగాలు రావాలన్నా టీడీపీ ప్రభుత్వం రావాలని సూచించారు. ఈ సైకో ముఖ్యమంత్రి ఎన్నికలకు ముందు మహిళల తలలకు ముద్దులు పెట్టాడని, ఇప్పుడు పెంచిన ధరలతో గుద్దులు గుద్దు తున్నాడని ఆరోపించారు. ఉత్తరాంధ్ర బీసీల ప్రాంతమని, ఈ ప్రాంతంలోని బీసీలకు మంచి చేస్తామని, పేద వాళ్ళను ధనవంతులని చేస్తా. సంపద సృంష్టించేలా పాలన ఉంటుందని తెలిపారు. రేపటి నుండి ఏ ఆసుపత్రిల్లో ఆరోగ్య శ్రీ బంద్ కాబోతోంది..ఇది బ్రేకింగ్ న్యూస్ అని రాసి పెట్టుకోవాలన్నారు. ఇప్పటికి రాష్ట్రానికి రూ.10లక్షల కోట్ల అప్పు. ఇప్పుడు రాష్ట్రానికి అప్పు పుట్టని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ రాష్ట్రాన్ని కాపాడేందుకు నేను ఉన్నానని, మీరంతా సహకరిస్తారా లేదా తమ్ముళ్లు, అక్క చెల్లెళ్లు చేతులెత్తి పిడికిలి బిగించి చెప్పాలని కోరారు. ఎస్.కోట ప్రజానీకాన్ని అడుగుతున్నా మీ కష్టాలు తీరాయా? అభివృద్ధి కనిపించిందా? కళ్ళున్న కబోదులారా చూడండి ఇక్కడకు ఎంతమంది వచ్చారో చూడండన్నారు. విద్యుత్, కూరగాయలు, నిత్యావసర వస్తువుల ధరలు, రిజిస్ట్రేషన్ చార్జీలు ఇలా పెరిగిపోయాయి. ఏంటి నీ బటన్ నొక్కుడు..10 రూపాయలు ఇచ్చి రూ. 100 బొక్కేయడమా అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వంలో బాదుడే బాదుడు, కరెంటు వస్తోందా చెప్పాలని ప్రజలని అడిగారు. నా ప్రభుత్వ హయాంలో మిగులు విద్యుత్ సాధించాం. కరెంటు చార్జీలు పెంచలేదన్నారు. తమ్ముళ్లు మీరందరూ పిడికిలి బిగించి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నా పర్యటనల్లో వేల మంది స్వాగతం పలుకుతున్నారు. నందమూరి తారకరామారావు చైతన్య రథంలో తిరిగి 9 నెలల్లో అధికారంలోకి టీడీపీని తీసుకొచ్చారు. మళ్లీ నా పర్యటనలు, రోడ్డు షోల ద్వారా ప్రజల్లో చైతన్యం వస్తోందని వెల్లడించారు. సైకో జగన్ కుర్రకుంక బెదిరిస్తే మనం పారిపోవాలా, నేను 45ఏళ్ల రాజకీయ జీవితంలో ఎవరికి భయపడలేదని స్పష్టం చేశారు. నా మీద కేసు పెడతా.. కేసు పెడతా అని ఈ ప్రభుత్వం బెదిరిస్తోందని, ఆ బెదిరింపులకు లొంగనని, ఈ సైకో గాడి బెదిరింపులకు క్విడ్ ప్రో కో నేను చేశానని అంటున్నాడు, ఆ రోజునే పెద్దవాళ్ళ ఇళ్ల కోసం టీడీపీ పెట్టిందని, ఇప్పుడు చంద్రన్న కానుక, పెళ్లి కానుక ఏమైంది, సంక్రాంతి కానుక ఏమైందన్నారు. అన్న క్యాంటిన్ సంగతేమిటి ప్రశ్నించారు. టిడ్కో ఇళ్ళు కట్టాం, అక్కడ వెడల్పు రోడ్లు, మంచి టైల్స్ తో ఫ్లోరింగ్ పెట్టాం. పార్కులు, రోడ్లు వంటి సౌకర్యాలు కల్పిస్తే కనిపించలేదా అని ఎద్దేవాచేశారు. ఒక సెంటు భూమి ఇస్తావా, అప్పట్లో టీడీపీ హయాంలో 2 సెంట్లు, 3 సెంట్లు భూమి ఇచ్చా. సైకో ముఖ్యమంత్రి నీకు దమ్ముంటే పేదల ఇళ్ల కోసం 3 సెంట్లు చొప్పున భూమి ఇయ్ అని డిమాండ్ చేశారు. లిక్కర్ మాఫియా రూ.40వేల కోట్లు, ఇసుక మాఫియా, సిమెంటు రూ.12వేల కోట్లు, ఎర్రచందనంలో రూ.7వేల కోట్లు, సీఎం జగన్మోహన్ రెడ్డికి పేదవాడంటే వెటకారం. సీఎం జగన్ దేశంలో అందరి కంటే డబ్బున్న వాడని స్పష్టం చేశారు. ఒక బాబాయ్ ని చంపాడు..ఇంకో బాబాయ్ ని జైలుకు పంపేడని ఆరోపించారు. ఈ సైకో ముఖ్యమంత్రి అంటే ప్రజలారా ఏంటి భయం మీకని ప్రజలను ప్రశ్నించారు. పోలీసులూ జాగ్రత్తగా పని చేయండి..లేదంటే ఎవరినీ వదిలిపెట్టను జాగ్రత్త అని హెచ్చరించారు. ఏంటి అవినాష్ రెడ్డి కేసు కోసం కోట్లు ఖర్చు పెడుతున్నారని, ఇలాంటి వారికి బుద్ధి చెప్పాలన్నారు. గిరిజనులకు అన్యాయం చేసిన వ్యక్తి ఈ ముఖ్యమంత్రని, వారి హక్కులు కాలరాస్తున్నారని, బాక్సైట్, కాల్ రైట్ వంటి గనులు కాజేసేందుకు ఏజెన్సీ లో రోడ్లు వేసుకుం టున్నారని ఆరోపించారు. గంజాయి అమ్మకాలు ఇక్కడే జరుగుతున్నాయని విమర్శించారు. అరకు కాఫీకి మంచి గుర్తింపు తీసుకొచ్చానని వెల్లడించారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధి పితామహుడు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. ఇదిలావుండగా చంద్రబాబు నాయుడుకి తీన్మార్, డీజే సౌండ్స్, మహిళల కోలాటం, భారీ స్వాగత ఏర్పాటులతో కూడిన గజ మాలతో ఘన స్వాగతం విజయనగరం జిల్లా నుండి వచ్చిన టీడీపీ నాయకులను కోళ్ల లలిత కుమారి ఆధ్వర్యంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, వసంత విహార్ అధినేత వల్లూరి జయప్రకాశ్ బాబు, టీడీపీ నియోజకవర్గ యువనేత గొంపకృష్ణ తదితరులు చంద్రబాబు నాయుడు కి స్వాగతం పలికారు.

=ఘనంగా జరుగుతున్న లక్ష్మి నరసింహ స్వామీ పూజలు

విశాలాంధ్ర-సీతానగరం: మండల కేంద్రంలోని సీతానగరం సువర్ణముఖినదీ తీరానగల రుక్మిణీ సత్యభామనమేత శ్రీవేణుగోపాల స్వామి దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటుచేసిన శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ప్రతీ గురువారం నిర్వహించే ప్రత్యేక పూజలకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తున్నారు. శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించడంతో పాటు ముడుపుల పూజలకు ఉదయం ఐదు గంటలనుండి సాయంత్రం వరకు బ్యాచుల వారీగా పూజలు చేస్తారు.సీతానగరం,బో బొబ్బిలి,పార్వతీపురం, బలిజిపేట,మక్కువ, రామభద్రపురం, కొమరాడ, తదితర మండలాల నుండే గాక ఒడిశా తదితరప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు రావడం గమనార్హం.మహిళలు, పురుషభక్తులు, యువతీ యువకులు, వయోజనులు పెద్ద ఎత్తున ముడుపులను కట్టి పూజలు నిర్వహించడం గమనార్హం.నిర్ణీత వారాలు పూజలు నిర్వహించి అనంతరం వారి ముడుపులని ఇలవేల్పు ఆలయాలకు వెళ్లి హుండీలో వేయడం జరుగుతుందని భక్తులు తెలిపారు.ఉగ్రనరసింహునిగా ఉండే శ్రీలక్ష్మి నరసింహుడి ముడుపులు పూజలు వల్ల శుభం కలుగుతుందని పలువురు భక్తులు తెలిపారు.ఈఆలయ ప్రతిష తరువాత సీతానగరం పేరు ప్రతిష్ఠలు అన్ని గ్రామాల్లో విస్తరించడం గమనార్హం.వివిధప్రాంతాల నుంచి భక్తులు పెద్దఎత్తున విచ్చేసి పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేయడం జరుగుతుందని అర్చకులు పీసపాటి శ్రీనివాసాచార్యులు తెలిపారు. ప్రతీ గురువారం తనతోపాటు ఆమంచి శ్రీనివాసాచార్యులు, పీసపాటి రామానుజా చార్యులు, కె.మురారి, శ్రీనివాసా చార్యులు పాల్గొని తనకు పూజలనిర్వహణలో సహకారాన్ని అందిస్తారని చెప్పారు. పెద్దఎత్తున భక్తులు వచ్చినప్పటికీ క్రమశిక్షణతోఉండి ముడుపులు పూజలు సక్రమంగా జరిగేందుకు సహకారాన్ని అందిస్తున్న తీరును కొనియాడారు.

వ్యక్తి ఆత్మహత్యా యత్నం

విశాలాంధ్ర-బెలగాం : భార్య మందలించిందని వ్యక్తి ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన సంఘటన గురువారం జరిగింది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసుల వివరాలు . పార్వతీపురం మండలం పెదబొండపల్లి గ్రామానికి చెందిన యాళ్ల ధనుంజయ నాయుడు వ్యవసాయ కూలి పని చేస్తూ ఉంటాడు. త్రాగుడు అలవాటు ఉంది. గురువారం తన భార్య లక్ష్మితో మాటమాట పెరిగి గొడవ జరిగింది. దగ్గర బంధువుల పెళ్లి ఉంది కావున త్రాగి ఊరిలో తిరగకు అని భార్య మందలించగా దానితో మనస్తాపం చెంది మధ్యాహ్నం ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఇంటిలో ఉన్న గ్యాస్టిక్ జ్వరంకు సంబందించినవి, నొప్పులకు సంబంధించిన మాత్రలు అధిక మొత్తంలో సేవించి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. భార్య పెళ్లికి వెళ్లి తిరిగి ఇంటికి వచ్చేసరికి మంచంపై పడి అపస్మారక స్థితిలోకి వెళ్లిపోవడంతో వెంటనే బంధువుల సహాయంతో ఆటోలో పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తీసుకొని రాగా వైద్యులు చికిత్స అందించారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేశారు.

మన్యం జిల్లాలో 4742మంది వాలంటీర్లకు సన్మాన కార్యక్రమం

విశాలాంధ్ర-పార్వతీపురం: ఈనెల 19నుండి నెలాఖరులోగా నాలుగు నియోజక వర్గాల్లో 4742మంది వాలంటీర్లకు సేవామిత్ర, సేవారత్న, సేవా వజ్ర సత్కార కార్యక్రమంను (గ్రామ/వార్డు సచివాలయంలో పనిచేస్తున్న వాలంటీర్లకు)సన్మాన కార్యక్రమం , ఘనంగ నిర్వహణకు జిల్లాఅధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మండలాల వారీగా సన్మానాలు చేయడం జరుగుతుందన్నారు. సేవావజ్ర ద్వారా ఎంపికైన వాలంటీర్లకు 30వేలు నగదు,సత్కారం, సేవారత్న ద్వారా ఎంపికైన వాలంటీర్లకు 20వేలు నగదు,సత్కారం, సేవామిత్ర ద్వారా మిగిలిన వాలంటీర్లు అందరికీ 10వేలు నగదు, సత్కారం అందజేయడం జరుగు తుందన్నారు. జిల్లాలో పార్వతీపురం,పాలకొండ, కురుపాం, సాలూరు నియోజక వర్గాల్లో 4633మంది వాలంటీర్లను సేవామిత్ర ద్వారా, 90మంది వాలంటీర్లని సేవారత్న ద్వారా,19మంది వాలాంటీర్లను సేవావజ్ర క్రింద సత్కారం చేయడం జరుగుతుందని జిల్లా అధికారులు ప్రకటించారు.పార్వతీపురం నియోజక వర్గంలో 1201మంది వాలంటీర్లను సేవామిత్ర ద్వారా, 20మంది వాలంటీర్లను సేవారత్న ద్వారా, ఐదుగురు వాలంటీర్లను సేవావజ్ర ద్వారా సత్కారం చేయడం జరుగుతుందన్నారు.కురుపాం నియోజక వర్గంలో 1223మంది వాలంటీర్లను సేవామిత్ర ద్వారా, 25మంది వాలంటీర్లను సేవారత్న ద్వారా, ఐదుగురు వాలంటీర్లను సేవావజ్ర ద్వారా సత్కారం చేయడం జరుగుతుందన్నారు.సాలూరు నియోజక వర్గంలో 915మంది వాలంటీర్లను సేవామిత్ర ద్వారా, 20మంది వాలంటీర్లను సేవారత్న ద్వారా, నలుగురు వాలంటీర్లను సేవావజ్ర ద్వారా సత్కారం చేయడం జరుగుతుందన్నారు.పాలకొండ నియోజక వర్గంలో 1294 మంది వాలంటీర్లను సేవామిత్ర ద్వారా, 25మంది వాలంటీర్లను సేవారత్న ద్వారా, ఐదుగురు వాలంటీర్లను సేవావజ్ర ద్వారా సత్కారం చేయడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకోసం ఆయా మండలాల ఎంపిడిఓలను సంప్రదించాలని జిల్లా అధికారులు ప్రకటించారు.

ఆటో బోల్తా పడి ముగ్గురు మహిళలకు గాయాలు

విశాలాంధ్ర-బెలగాం: ఆటో బోల్తా పడిన సంఘటనలో ముగ్గురు మహిళ లకు తీవ్ర గాయాలైన సంఘటన గురువారం చోటు చేసుకుంది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్‌పోస్టు పోలీసుల వివరాలివి. కొమరాడ మండలం మసిమండ గ్రామానికి చెందిన తీళ్ల రమా వ్యవసాయ కూలి పని చేస్తూ జీవిస్తూ ఉంటాది. గురువారం తన ఇంటికి వెళ్ళడానికి కూనేరులో కద్రక ప్రియ, హిమరిక ఈలమ్మ లతో కలసి ఆటోలో మసిమండ వస్తుండగా తుమ్మలవలస గ్రామం మలుపు వద్దకు వచ్చేసరికి ఆటో డ్రైవర్ సడన్ బ్రేకు వేయడంతో కూనేరులో ఆటో పైన ఎక్కువ మొతాదులో ఇనుప రేకులు లగేజీ ఎక్కించడం వల్ల బోల్తాపడింది. ఈసంఘటనలో ఆటోలో ప్రయాణి స్తున్న రమా, ప్రియ, ఈలమ్మ ముగ్గురకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే రామభద్రపురం పి.హెచ్.సి కి తీసుకుని రాగా వైద్యులు ప్రాధమిక చికిత్స అందించి మెరుగైన వైద్యానికి పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేశారు. వైద్యులు చికిత్స అందించారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు.

మన్యం జిల్లాలో రాత్రిపూట విద్యుత్ కోతలు ఆపాలి

22న విద్యుత్ ఆఫీస్ దగ్గర నిరసన

విశాలాంధ్ర-బెలగాం: స్థానిక సుందరయ్య భవనంలో సిపిఎం ప్రజాసంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు మాట్లాడుతూ వేసవి ఎండల తీవ్రత ఉక్క పోత వడగాల్పులతో జిల్లాలో ప్రజలు పార్వతీపురం పట్టణం, మండలం గ్రామాల్లో విద్యుత్ కోతలతో ప్రజలు తీవ్రంగా అల్లాడిపోతున్నారని, పార్వతీపురం జిల్లా కేంద్రంలో టౌన్, బెలగాం ప్రాంతాల్లో అకారణంగా రోజు రాత్రుల్లు భోజనాలు, నిద్రించే సమయాల్లో విద్యుత్ కోతలు చేస్తున్నారని, వీటిని వెంటనే ఆపాలని రాష్ట్ర ప్రభుత్వం, విద్యుత్ శాఖ అధికారులను కోరుతున్నామన్నారు. పార్వతీపురంలో గత కొన్ని సంవత్సరాలుగా జరగని అమ్మవారి పండుగలు జరుగుతున్న సందర్భంగా పూర్తిస్థాయిలో విద్యుత్తు, మంచి నీటి సౌకర్యం సక్రంగా అందించాల్సిన బాధ్యత ఈ ప్రాంతంలో ఉన్న విద్యుత్తు అధికారులది, రాష్ట్ర ప్రభుత్వానిదని అన్నారు. రాష్ట్రంలో ముందుచూపుతో అదనపు విద్యుత్తుని సమకూర్చి కోతలు లేకుండా చూడాలని సిపిఎం పార్వతీపురం మన్యం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. నాలుగు రోజుల్లో విద్యుత్ కోతలు అరికట్టనిచో ఈనెల 22న పార్వతీపురం విద్యుత్ కార్యాలయం వద్ద పెద్దఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర -చీపురువల్లి: జేమ్స్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన విజయనగరం జిల్లా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు బెల్లాన వంశీకృష్ణ గురువారం చీపురుపల్లి పట్టణంలో జేమ్స్ హాస్పిటల్, చీపురుపల్లి (రుంకాన వీధి)శిరిడి సాయి ఆలయ నిర్వాకులు మరియు మానవియత స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన విజయనగరం జిల్లా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు బెల్లాన వంశీకృష్ణ చీపురుపల్లి మండల వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పిలి అనంతం,మండల పార్టీ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనువాస నాయుడు శ్రీ కనకమహాలక్ష్మి ఆలయ కమిటీ చైర్మన్ ఇప్పిలి గోవిందరావు, జిల్లా టెలికాం బోర్డ్ సభ్యులు ఇప్పిలి తిరుమల, ఎంపీటీసీ ముల్లు పైడిరాజు,పార్టీ నాయకులు అప్పికొండ అధిబాబు, సింహాచలం ప్రబాత్, రుంకాన రామారావు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు బి.వి గోవిందరాజులు, తంగుటి రామకృష్ణ, జేమ్స్ హాస్పిటల్ డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వేసవి తాపానికి ఉపసమనం వడగండ్ల వాన



విశాలాంధ్ర-కురుపాం: గతకొద్ది రోజులుగా భారీ గా పెరిగిన పగటి ఉష్ణోగ్రతలు నుంచి గురువారం సాయంత్రం కురిసిన వడగండ్ల వాన తాత్కాలిక ఉపసమనం కలిగించినట్లైంది. నాలుగు రోజులు గా ఉదయం తొమ్మిది నుంచి ఉష్ణోగ్రతలు 38-46డిగ్రీలు మధ్య నమోదు కావడం తో ప్రజలు అడుగు బయట పెట్టాలంటే బెంబేలెత్తి పోయారు. సాయంత్రం అకస్మాత్తుగా కురిసిన వర్షం తో వాతావరణం చల్లగా మారటం తో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

బంగారమ్మ తల్లిని దర్శించుకున్న కోలగట్ల

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : విజయనగరంలోని కొత్తపేట యాదవవీధిలో కొలువైన చల్లని తల్లి శ్రీ బంగారమ్మ తల్లి జాతర మహోత్సవంలో ఏపీ శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి పాల్గొన్నారు. గురువారం సాయంత్రం ఆ తల్లిని దర్శించుకుని పూజలు జరిపారు. సిరిలొలికే కల్పవల్లి, చక్కని తల్లి బంగారమ్మ చల్లని చూపు నియోజకవర్గ ప్రజలపై ఎప్పుడూ ఉండాలని కోలగట్ల ప్రార్థించారు. తొలుత స్థానిక ప్రజా ప్రతినిధులు, పెద్దలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఘనంగా సత్కరించారు. ఆయన వెంట రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి మండలి డైరెక్టర్ సంఘంరెడ్డి బంగారునాయుడు, వైసీపీ నాయకులు ముద్దాడ మధు, ఇసరాపు రామకృష్ణ, గదుల సత్యలత తదితరులు పాల్గొన్నారు.

తప్పుల్లేని ఓటర్ల జాబితాను తయారుచేయాలి

కలెక్టర్ నాగలక్ష్మి ఎస్

విశాలాంధ్ర-విజయనగరం : ఓటర్ల జాబితా లోని మార్పులు చేర్పులను బి.ఎల్.ఓ ఆధ్వర్యం లో తనిఖీ చేసి తప్పులు లేని ఓటర్ల జాబితాలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు సూచించారు. క్లెయిమ్స్ , అభ్యంతరాలను వ్యక్తిగతంగా పరిశీలించి క్లోజ్ చేయాలని అన్నారు. మండల వారీగా ఓటర్ల జాబితాలను విశ్లేషించుకొని జనాభా నిష్పత్తి కి తగ్గట్టుగా జస్టిఫికేషన్ ఉండేలా చూడాలన్నారు. ఇప్పట్నుంచే ఈ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. గురువారం రాష్ట్ర ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జిల్లా ఎనికల సరళి పై రూపొందించిన ఎస్.ఓ.పి (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్) ను పిపిటి ద్వారా వివరించారు. వోటర్ల జాబితా సవరణ పై, ఈ వి ఎం గోడౌన్ స్టేటస్ , ఎపిక్ కార్డుల పంపిణీ , పోలింగ్ స్టేషన్ల నిర్వహణ, సిబ్బంది నియామకం, రాండమైజేషన్, శిక్షణలు, డాటా అప్లోడ్ చేయ డం తదితర ఎన్నికల ప్రక్రియకు అవసరమైన అన్ని అంశాల పై సమగ్రంగా ఎస్.ఓ.పి ని తయారు చేసి వివరించారు. అదే విధంగా మరో 5 గురు కలెక్టర్ లు కూడా వారి ఎస్.ఓ పి లను రాష్ట్ర ఎన్నికల అధికారికి వివరించారు. సమావేశం అనంతరం కలెక్టర్ నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులకు పలు సూచనలు జరీ చేసారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జే.సి మయూర్ అశోక్, డి.ఆర్.ఓ గణపతి, అర.డి.ఓ సూర్యకళ., ఉప కలెక్టర్ లు పద్మలత, సూర్య నారాయణ, శేష శైలజ, నూక రాజు, తదితరులు పాల్గొన్నారు.

మండే ఎండలు.. ఉక్కపోతతో ప్రజలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: గత మూడు రోజులుగా ఎండలు మండిపోతున్నాయి. దీనికి తోడు విద్యుత్ కోతలు కూడా తోడవడంతో ప్రజలంతా తీవ్ర ఉక్కపోతతో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు ఎండాకాలం మే నెలలో తన ప్రతాపాన్ని చూపడంతో ప్రజలంతా ఉదయం 9 గంటలకు తమ పనులను ముగించుకొని ఇంటి వద్ద ఉండేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఎంతో అవసరమైతే తప్ప ఎవరో బయటకు వచ్చే పరిస్థితి ప్రస్తుతం ఏర్పడింది. సాయంత్రం 6 గంటల వరకు ఎండ తీవ్రత తగ్గకపోవడంతో ప్రజలంతా తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, బాలింత స్త్రీలు, పిల్లలు ఎండ తీవ్రతను తట్టుకోలేక పోతున్నారు ఆయన వేడి తీవ్రత నుండి కొంత ఉపశమనం పొందేందుకు శీతల పానీయాల పై ప్రతి ఒక్కరూ ఆసక్తి చూపుతున్నారు. దీనినే ఆసరాగా తీసుకున్న వ్యాపారస్తులు శీతలపానీయాల ధరలను రెట్టింపు చేశారు. గత మూడు రోజులుగా గరిష్ట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటి ఉండడంతో ప్రజలు బయటకు వచ్చేందుకు వెనుకడుగు వేస్తున్నారు. ఈ వేడి నుండి కొంత ఉపశమనం పొందేందుకు స్వచ్ఛంద సంస్థలు మజ్జిగ చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. తీవ్రమైన వడగాలులతో కూడిన ఎండకు తోడు అప్రకటిత విద్యుత్ కోతల తో తీవ్ర ఉక్కపోతకు గురి అవుతున్నారు. ఎండల దాటికి తట్టుకోలేక ఇటీవల కాలంలో కాయగూరల ధరలు కూడా విపరీతంగా పెరిగాయి. ప్రస్తుతం ఈ విధంగా ఉంటే రానున్న కాలంలో వేడి ఏ విధంగా ఉంటుందోనని ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు

ఈవీఎం గొడౌన్లు సిద్ధంచేయాలి

విశాలాంధ్ర-పార్వతీపురం: ఈవీఎం గొడౌన్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపిం చాలని, ప్రస్తుతం వినియోగిస్తున్న వాటికి మరమత్తులుచేసి సిద్ధంచేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేశ్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లను కోరారు. గురువారం జిల్లా కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లతో ఆయన వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియోకాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికలఅధికారి మాట్లాడుతూ ఈసంవత్సరం మార్చి 31నాటికిగల క్లెయిమ్స్, అబ్జెక్షన్స్ వెంటనే క్లియర్ చేయాలని తెలిపారు. ఓటరు జాబితాలో చేర్పులు, తొలగింపులు జూన్ నాటికి పూర్తిచేయాలన్నారు. కొత్తగా ఈవీఎం గోడౌన్ నిర్మించాల్సిన చోట ప్రతిపాదనలు పంపించాలని, ప్రస్తుతం వినియోగిస్తున్న గొడౌన్లకు మారమ్మత్తులు చేసి బాగుచేయించి సిద్ధం చేయాలని తెలిపారు. జూన్ నుండి ఈవీఎం సరఫరా జరుగుతుందని, సెప్టెంబర్ నాటికి కేటాయించిన మొత్తం ఈవీఎం లను అందజేయడం జరుగుతుందన్నారు. ఈవీఎం పై సిబ్బందికి శిక్షణ అందించాలని సూచించారు. అలాగే ఓటరు జాబితా లో చేర్పులు, తొలగింపులు,ఎపిక్ కార్డ్స్ పంపిణీ, ఈ ఆర్ ఓ నెట్-2పై ప్రచారం తదితర అంశాలపై సూచనలు, ఆదేశాలు జారిచేశారు. జిల్లాలోఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రణాళికను జిల్లా కలెక్టర్లు తెలియజేసారు. ఈవీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు, ఎన్నికల సూపరింటెండెంటు రవికుమార్ లు పాల్గొన్నారు.

చంద్రబాబుతో ద్వారపురెడ్డి భేటీ

విశాలాంధ్ర-పార్వతీపురం: విశాఖ పర్యటనలో ఉన్న టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ప్రతిపక్షనేత నారా చంద్రబాబునాయుడుతో మాజీఎమ్మెల్సీ, టీడీపి అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి జగదీష్ గురువారం వేపగుంటలో భేటి అయ్యారు. పార్వతీపురం నియోజకవర్గంలో పార్టీ పరిస్థితిపై చంద్రబాబు ఆరాతీసినట్లు జగదీష్ తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాలను ముందుండి నడిపించాలని సూచించినట్లు జగదీష్ వెల్లడించారు. వచ్చేఎన్నికల్లో పార్వతీపురంలో టీడీపీ జెండాను ఎగురవేస్తామని ఆయనకు మాటిచ్చినట్లు జగదీష్ తెలిపారు. అంతా కలిసికట్టుగా పనిచేసి పార్వతీపురం శాసనసభ నియోజకవర్గం సీటులో టీడీపీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని చంద్రబాబు నాయుడు కోరారని తెలిపారు. విశాఖజిల్లా చోడవరం నియోజకవర్గం జనసమీకరణ బాధ్యతను పార్టీ జగదీష్ కు అప్పగించిన సంగతి తెలిసిందే.

పాఠశాలలు ప్రారంభం నాటికి అన్ని వసతులు

ఐటిడిఏ పీవో కల్పన కుమారి

విశాలాంధ్ర-సీతంపేట: సీతంపేట వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు ప్రారంభం అయ్యే నాటికి విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పించాలని ఐటిడిఏ పీవో కల్పన కుమారి అన్నారు. గురువారం ఐటిడిఎ పరిధిలోగల విద్యాశాఖ అధికారులు మరియు ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభం అయిన తర్వాత అధికారులంతా క్షేత్రస్థాయిలో పర్యటించాలని అన్నారు. విద్యార్థులకు అత్యుత్తమ బోధన అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వసతి గృహాల్లో మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. నాడు నేడు పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని హెచ్ఎంలకు సూచించారు. విద్యార్థులకు రావాల్సిన జగనన్న వసతి దీవెన, విద్యా దీవెన, ప్రభుత్వం నుంచి వచ్చే కిట్లు వంటి పథకాలు విద్యార్థులకు సక్రమంగా అందేలా చూసుకోవాలని అన్నారు. విద్యార్థులకు పుస్తకాల పంపిణీలో అలసత్యం ఉండకూడదని అన్నారు.ఈ కార్యక్రమంలో డీడీలు నగేష్, సూర్యనారాయణ, ఓఎస్డీ ఎడ్యుకేషన్ యుగంధర్, ఈఈ మురళి, ఏటీడబ్ల్యూవోలు, హెచ్ఎంలు, ప్రిన్సిపాల్స్, హెచ్ డబ్ల్యూవోలు తదితరులు పాల్గొన్నారు.

అండర్ 19 కబడ్డీ బాల, బాలికల జట్ల ఎంపిక పూర్తి

జిల్లా అధ్యక్షులు కౌశిక్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఈ నెల20,21 తేదీల్లో విజయనగరంలో స్థానిక రాజీవ్ క్రీడా ప్రాంగణంలో జరగనున్న రాష్ట్ర పోటీలకు , అండర్ 19 జిల్లా బాల బాలికలు జట్లు ఎంపిక గురువారం పూర్తి అయ్యింది స్థానిక రాజీవ్ క్రీడా ప్రాంగణంలో జరిగిన ఎంపిక ప్రక్రియలో జిల్లా జట్లును ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా కబ్బడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వర్ కౌశిక్, కార్యదర్శి కాళ్ళ సూరిబాబు, డి వో ఈ ఓ సురేష్ బాబు,అండర్ 19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించి సత్తా చాటాలని కోరారు.విజయనగరం అంటే కబ్బడ్డీకి పేరు అని బాగా ఆడి ఆ పేరు నిలబడే విధంగా విజేతలుగా నిలవాలని ఆకాక్షించారు. ఎంపిక ప్రక్రియలో కబ్బడ్డీ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి పి శ్రీనివాసరావు, బొమ్మన రామారావు, స్కూల్ గేమ్స్ కార్యదర్శి ఎల్ వి రమణ పాల్గొన్నారు.

21న ఆరోగ్య గాయత్రి ఉచిత వైద్యశాల

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పట్టణంలోని గాయత్రిభవన్ లో ఈనెల 21న బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో ఆరోగ్య గాయత్రి ఉచిత వైద్య శాల ప్రారంభిస్తున్నట్లు బ్రాహ్మణ సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్.డి.వి.శ్రీకాంత్, సంఘం అధ్యక్షులు భోగరాజు, కె.బాబూజీ తెలియజేసారు. సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆరోజు ఉదయం 7-30గంటలనుండి నిర్వహించు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శాసనసభ ఉపసభాపతి, ఎంఎల్ఏ కోలగట్ల వీరభద్రస్వామి విచ్చేస్తున్నట్లు తెలిపారు. వారంలో ఆరు రోజుల పాటు జరుగు వైద్య శాలలో నగరంలో నిష్ణాతులైన వైద్యులు పలురకాల రోగులకు కుల మతాలకు అతీతంగా ఉచిత వైద్య సేవలు అందిస్తారని, సమాఖ్య ద్వారా వైద్యేతర సహకారం ఉంటుందని తెలిపారు. జిల్లా ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈసమావేశంలో ప్రాజెక్టు చైర్మన్ ధవళవెంకటరావు, వారణాసి నరసింహమూర్తి, భరద్వాజ చక్రవర్తి,ఎంబిబిఎస్.సూర్యలక్ష్మీ, ఎంఎస్.ప్రకాశరావు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ, వార్డు వాలంటీర్లకు సేవా పురస్కారాల ప్రదానం : కలెక్టర్

విశాలాంధ్ర-విజయనగరం: గ్రామాలు, మునిసిపల్ వార్డుల్లో అను నిత్యం తమ పరిధిలోని ప్రజలకు అందుబాటులో వుంటూ వెలకట్టలేని సేవలు అందిస్తున్న గ్రామ, వార్డు వాలంటీర్లను సేవా పురస్కారాలతో గత రెండేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం సత్కరిస్తున్న విషయం తెలిసిందే. దీనిలో భాగంగా వారిని ఈ ఏడాది కూడా సేవా పురస్కారాలతో సత్కరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి విజయవాడలో శుక్రవారం ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర స్థాయిలో ప్రారంభిస్తుండగా జిల్లాస్థాయిలో కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో ఉదయం 10 గంటలకు జరిగే కార్యక్రమంలో జిల్లా కు చెందిన మంత్రి బొత్స సత్యనారాయణ, ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి, జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎం.పి. శ్రీబెల్లాన చంద్రశేఖర్, జిల్లాకు చెందిన శాసనమండలి, శాసనసభ సభ్యులు, జిల్లా కలెక్టర్, ఇతర జిల్లా అధికారులు పాల్గొంటున్నారు. జిల్లాలో 9,997 మంది గ్రామ, వార్డు వాలంటీర్లకు పురస్కారాలు ప్రదానం చేయనున్నట్టు కలెక్టర్ నాగలక్ష్మి ఎస్ వెల్లడించారు. అత్యున్నతమైన సేవా వజ్ర పురస్కా రానికి 36 మంది, సేవారత్నకు 160, సేవామిత్రకు 9801 మంది ఎంపికైనట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. డి.ఎల్.డి.ఓ. నిర్మలాదేవి నేతృత్వంలో జిల్లాస్థాయి పురస్కారాల ప్రదాన కార్యక్రమం నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు.

22 నుంచి రిలే నిరాహారదీక్ష లు

విశాలాంధ్ర-కురుపాం: ఎపిఈజిఎ రాష్ట్ర నాయకత్వం ఆదేశాలు మేరకు ఈ నెల 22వ తారీకు నుండి నిరసన కార్యక్రమాలు లో భాగంగా రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు ఎపిఈజిఎ జిల్లా అధ్యక్షుడు కాపు శంకర్రావు తెలిపారు. ఈ నెల 22వ తారీఖున పార్వతీపురం 23న సాలూరు 24న కురుపాం మరియు 25న పాలకొండలో నిర్వహించ తలపెట్టితిమి కావున ఎపిఈజిఎ లో భాగం అయిన ఉద్యోగులు మా తో కలిసివచ్చే ఉద్యోగ సంఘాలు మరియు కాంట్రాక్టు అవుట్ సౌరసింగ్ ఉద్యోగులు మా పోరాటంలో భాగస్వాములు కావాలని ఆహ్వానం పలుకుతున్నాం ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట కాపు శంకరరావు మరియు కె నాగేంద్రసాయి కురుపాం తాలూకా యూనిట్ ప్రెసిడెంట్ మిగిలిన కార్య వర్గ సభ్యులు పాల్గొన్నార: రిలే నిరాహార దీక్షలు యొక్క ఉద్దేశం ఏ మనగ ఎంప్లాయిస్ సాలరీస్ చట్టబద్దత ప్రతినెల 1నే జీతాలు పింఛన్లు రావాలని కరువు భత్యం సెంట్రల్ గవర్నమెంట్ అనుగుణంగా రావలసిన పెర్సెంటేజ్ వచ్చేట్టు ఉద్యోగుల జిపిఎఫ్ ,ఎపిజిఐయూల్ఐ ఫండ్స్ గవర్నమెంట్ వాడకుండా ఉండేందుకు రిటైర్ అయినా ఎంప్లాయ్ కి రిటైర్మెంట్ రోజే అన్ని బెనిఫిట్స్ అందేలాగా చూడమని కాంట్రాక్టు అవుట్ సౌరసింగ్ రెగ్యులర్ చేయమని సీపీఎస్ రద్దు చేసి ఓపీసీ అమలుచేయాలని డిమాండ్ చేశారు.

లేగ దూడల సంరక్షణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి : ఈఓ డా॥దామోదర్ రావు

విశాలాంధ్ర-వేపాడ : రైతులందరూ లేగ దూడల సంరక్షణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నప్పుడే పాడి పరిశ్రమ లాభదాయకంగా ఉంటుందని జిల్లా పశు గణాభివృద్ధి సంఘం ఈ వో డాక్టర్ ఎస్ దామోదర్ రావు సూచించారు. గురువారం మండలంలోని బల్లంకి గ్రామంలో పశువైద్యాధికారి బి. సింహాచలం నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన లేగ దూడలు ప్రదర్శనలో 60 లేగ దూడలు పాల్గొన దంతో కార్యక్రమం విజయవంతంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ఈ వో ముఖ్యఅతిథిగా పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పాల ఉత్పత్తి ద్వారా తక్కువ లాభాలు వస్తాయని, అదే ఆడ లేగదూడల పెంపకం ద్వారా అధిక ఆదాయం వస్తుందని ఆ దిశగా రైతులు ఆలోచన చేయాలని కోరారు.ముఖ్యంగా ఆడ లేగదూడల వీర్యనాలిక ఖరీదు1350 రూపాయలు కాగా ప్రభుత్వం సబ్సిడీ పై 500 రూపాయలకే అందిస్తుందని , ప్రస్తుతం పశు వైద్య కేంద్రాల్లోనూ , గోపాలమిత్రలు, ఏహెచ్ఏ ల వద్ద ఈ వీర్య నాలికలు అందుబాటులో ఉన్నాయని,ఈ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అలాగే శృంగవరపుకోట ఏరియా పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి చలపతిరావు మాట్లాడుతూ రైతులందరూ లేగ దూడలు పుట్టిన అరగంట లోగా అధిక పోషకాలు ఉన్న జున్నుపాలను ఎక్కువగా త్రాగించాలని అప్పుడే లేగ దూడలకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని సూచించారు. అలాగే దూడలకు వారం రోజుల తరువాత ఏలిక పాముల నివారణ మందులు పట్టించాలని, విటమిన్ ఏ ఇంజక్షన్లు చేయించుకోవాలని, పశువైద్య సిబ్బంది సూచనలు పాటిస్తూ దూడల పెంప కాన్ని లాభ దాయకంగా మార్చుకోవా లని కోరారు. అనంతరం మూడు నెలలు ఆరు నెలలు ,ఏడాదిలోపు వయసు కలిగిన లేగదూడల ప్రదర్శనలో 60 లేగ దూడలు, యజమానులు పాల్గొనగా, విజేతలుగా నిలిచిన దూడల యజమానులు పల్లి సత్తి బాబుకు ఆరు నెలల విభాగంలో ప్రథమ బహుమతి, తాడాన మహేష్ కు ఏడాది లోపు విభాగంలో ప్రథమ బహుమతి, తాడాన సావిత్రికి మూడు నెలల విభాగంలో ప్రథమ బహుమతికి ఎంపిక కావడంతో వారికి పశుసంవర్ధక శాఖ అధికారు లు, ప్రజాప్రతినిధులచే ప్రత్యేక బహుమతులను అందజేశారు. ప్రదర్శన లో పాల్గొన్న మిగిలిన 57 లేగదూడల యజమానులకు ప్రోత్సాహక బహుమతులు, మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈవో డాక్టర్ ఎస్ దామోదర్ రావు, ఏ వి హెచ్ ఏ డి డాక్టర్ బి చలపతిరావు, మండల పశువైద్యాధికారి డాక్టర్ బి సింహాచలం నాయుడు ఉప సర్పంచ్ పల్లి ధనుంజయ్, గ్రామ పెద్ద బొడ్డు శ్రీను, పంచాయితీ కార్యదర్శి మూర్తి, ఏ హెచ్ ఏ లు ,గోపాల్ మిత్ర,స్థానిక రైతులు అధిఖ సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రతీ ఇంటికి ప్రభుత్వ పరిపాలన : ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి: ప్రభుత్వ పరిపాలనను ప్రతి ఇంటి గడపవద్దకు తీసుకువచ్చిన ప్రజానాయకుడు ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి అని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పేర్కొన్నారు.గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని పారధి గ్రామంలో ఎమ్మెల్యే శంబంగి పర్యటించారు. ముందుగా గ్రామంలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ప్రతి గడపకు వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఆయా కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్దిని వివరించి కరపత్రాలును అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ వైఎస్సార్సీపీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అన్నారు.ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించడమే కాకుండా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకే ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు.మాది మాటల ప్రభుత్వం కాదు అని చేతల ప్రభుత్వం అని ఆయన స్పష్టం చేశారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో 98 శాతం వరకు నెరవేర్చిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందని అన్నారు.దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్రెడ్డి ప్రజలకు గుర్తిండిపోయేలా ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలు చేపట్టారన్నారు.ఆయన బాటలోనే వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి పయనిస్తూ ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషిచేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి శంబంగివేణుగోపాలనాయుడు, జడ్పీటీసీ సంకిలి శాంతకుమారి,వైస్ ఎంపీపీ అరసాడ శంకరావు, సర్పంచ్ ప్రతినిది ఉత్తరావల్లి దనంజయ రావు,ఎంపీటీసీ అల్లాడ ఉమ, ఉప సర్పంచ్ బొంగు నాగభూషణ, బుడా ప్రతినిది ఇంటి గోపాలరావు,పిఎసిఎస్ అధ్యక్షులు బొమ్మి అప్పలనాయుడు,మండల జేసిఎస్ కన్వీనర్ తమ్మిరెడ్డి దామోదర్, వైసీపీ నాయకులు ఉత్తరావల్లి అప్పలనాయుడు,అల్లాడ నగేష్ కుమార్,కనిమేరక సత్యం,అల్లాడ ప్రసాద్,పైడిరాజు,వివిధ గ్రామ సర్పంచులు,ఎంపీటీసీలు, ప్రభుత్వ అధికారులు,సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

కాశాపేట గ్రామపంచాయతీలో కాలువలో పూడికతీత

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని కాశాపేట గ్రామపంచాయతీలో కాలువల్లో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని, పూడికను తీసివేసే కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. సర్పంచ్ తేలు దనంజయమ్మ సెక్రటరీ మురళి దగ్గరుండి కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేశారు.అన్ని వీదుల్లోని కాలువలను శుభ్రం చేస్తున్నట్లు వారు చెప్పారు. సాయంత్రం 3గంటల నుండి స్పందన పిర్యాదులు స్వీకారం కూడా సచివాలయంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామపెద్దల సహకారంతో పాటు మండల అధికారుల సహకారంతో పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు సమన్వయంతో ప్రభుత్వ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.